
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 26, అక్టోబర్ 2023 16 పేజీలు



## వైభవంగా అమ్మవారి శోభాయాత్ర



వివరాలు లోపలి పేజీల్లో...



## అడుగడుగునా.. నిఘా

**ప్రత్యేక తనిఖీ బృందాలు**

**ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు**

**అందుబాటులోకి సి విజిల్ యాప్**

ప్రభాతవార్త, ఖమ్మం : రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నిర్వహణకుగాను ఈనెల 9న ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో తనిఖీలు ముమ్మరమయ్యాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఒకవైపు పోలీస్‌శాఖ, మరోవైపు టాస్క్‌ఫోర్స్ బృందాలు, ఎన్నికల యంత్రాంగం నిఘా పెంచింది. ఎలాంటి ఆధారాలు లేకుండా నిత్యం తరలిస్తున్న డబ్బు, బంగారం, చీరెలు తదితర వస్తువులను పట్టుకొని సీజ్ చేస్తున్నారు. దీంతో ప్రతి ఒక్కరు అలర్ట్ అయ్యారు. అంతర్‌రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు కొనసాగిస్తున్నారు. గట్టి నిఘా ఉన్నప్పటికీ పలువురు నగదు, బంగారం, మద్యం తరలిస్తూ పట్టుబడుతున్నారు. సరైన ఆధారాలు చూపించకపోవడంతో కేసుల పాలవుతున్నారు.





2వ పేజీలో...



2 లో..

## ఇది అభివృద్ధికి... అహంకారానికి జరుగుతున్న యుద్ధం

-పోలీసులు తమ ఉద్యోగాలు తాము చేస్తారు
-వారి వృత్తిపై నిందలు వేయడానికి సిగ్గుండాలి
- నన్ను ఖాసీం రజ్వీతో పోల్చడం హాస్యాస్పదంగా ఉంది
- పదవులు అన్ని దర్జాగా అనుభవించి నేడు నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై, ప్రభుత్వంపై ఎలా ఆరోపిస్తున్నారు
-మీకు సీటు ఇస్తే మంచి .. లేకపోతే చెడా ...?
-గోదావరి జలాలతో పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అన్న పెద్ద మనిషివి.. ఇప్పుడు ఖమ్మం ప్రజల కాళ్ళతో ఏం పనో మరి ఆయనకే తెలవాలి
-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

ఖమ్మం అభివృద్ధికి అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధమని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం నెహ్రూ నగర్ నందు ప్రముఖ న్యాయవాది మల్లాది వాసుదేవరావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరాభివృద్ధికి ఒక పెద్ద మనిషి అహంకారానికి మధ్య జరిగిన పోరు అని మంత్రి అన్నారు. కేవలం రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం జరుగుతున్న పోరాటంలో అభివృద్ధే



2 లో..

## సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

ఖమ్మం, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో భయాందోళనలకు తావులేకుండా చేయడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స నిర్వహిస్తున్న ఫ్లాగ్ మార్చ్‌లో భాగంగా ఖమ్మం జిల్లాలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాల ఫ్లాగ్‌మార్చ్‌ల



9లో...

## మాదిగల విశ్వరూప మహాసభకు తరలి రండి

- వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలకు గుణపాఠం తప్పదు
- వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఆమోదించాలి
- రాష్ట్రంలో 14 అసెంబ్లీ సీట్లు మాదిగలకు కేటాయించాలి
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్



2 లో..

## 27న పాలేరులో.. సిఎం కేసీఆర్ సభ

**సభకు ఏర్పాట్లు పూర్తి**
**జీళ్లచెరువులో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి**

ఖమ్మం రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఈనెల 27న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలేరులో జరుగుతుందని, సభను జయప్రదం చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కోరారు. బుధవారం జీళ్లచెరువులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం కేసిఆర్ మొదటగా పాలేరులోనే సభలో

# అడుగడుగునా.. నిఘా

మొదటి పేజీ తరువాయి

రెవిన్యూ ్య, ఎక్సైజ్, పోలీస్, అటవీ, ఐటి శాఖల అధికారులు ఈనెల 9 నుండి తనిఖీలు నిర్వహిస్తూ ఎన్నికల కోడ్ అమలుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర, రా ష్ట్ర ఎన్నికల కమీషన్స్ ఆదేశాల మేరకుచెక్‌పోస్టల వద్ద నిఘా విస్తృతం చేశారు. జిల్లాలో అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టలను ఏర్పాటు చేసి వచ్చీపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు అంతర్ రాష్ట్ర, జిల్లా చెక్‌పోస్టలన్నింటినీ పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఎప ్పటికప్పుడు ఆయన పరిస్థితులను సమీక్షిస్తున్నారు. నగదు, మద్యం రవాణాను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అంతేగాకుండా బెల్ట్ షాపుల్లో మద్యం నిల్వ ఉంచి అక్రమంగా అమ్ముతున్న వారిపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు చర ్యలు చేపట్టారు. కేసులు కూడా నమోదు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేసే నిమిత ్తం సి విజిల్‌యాప్‌ను అందుబాటులోకి తెచ్చా ్చరు. రాజకీయ పక్షాల అభ్యర్థులు నగదు, మద ్యం, ఓటర్లను ఆకర్షించేందుకు బహుమతులు పంపిణీ చేసినా ఈ యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చు ్చ. నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించినా, లౌడ్ సీ ్పకర్లు ఉపయోగించినా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు ్చ. గూగుల్, యాపిల్ పే నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ యాప్‌ను ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో అనుసంధానం చేశారు. 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియజేస్తారు. మైక్, సౌండ్ సిస్టమ్ అనుమతికి ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. వివిధ పార్టీల అభ్యర్థులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా ర్యాలీలు నిర్వహించుకోవాలి. ఈ విషయంలో పోలీస్‌శాఖ, ఎన్నికల అధికారుల నిఘా ఉంటుంది. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఉపయోగించే సామాగ్రి ధరలు జిల్లా కమిటి నిర్ణయం మేరకు ఉండాలి. ఎన్నికలో ్ల పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని నమోదు చేయడానికి ఈ ధరలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈవిఎంలు, వివిప్యాడ్ ్ల, ర్యాండమైజేషన్ పూర్తి గావించి నియోజకవర్గకేంద్రాల్లోని స్ట్రాంగ్‌రూంలలో భద్రపరిచారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖరు ్చల వివరాలను సేకరించడంలో వ్యయ పరిశీలకుల పర్యవేక్షణ ఉంటుంది. ఒక్కొక్క అభ్యర్ధి ప్రచారం నిమిత్తం రూ.40లక్షలు మాత్రమే ఖరు ్చ చేయాల్సి ఉంటుంది. ఖర్చుల వివరాలు నమోదు చేసేం దుకు వ్యయ పరిశీలకులు రిజిస్టర్లను నిర్వహించాలి, ఖరు ్చల వివరాలు తెలియపరచకపోతే వ్యయపరిశీలకులకు నోటీసులు జారీ చేయనున్నారు. డిసెంబర్ 5 నుండి 2024 జనవరి 4వ తేది వరకు అభ్యర్థుల ఖరు ్చల వివరాలను తెలియపరచాల్సి ఉంటుంది. అదేవిధంగా డిజిటల్ లావాదేవీలను పరిశీలించడానికి ప్రత్యేక బ్యాకింగ్ సెల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. డిజిటల్ లావాదేవీలపై కూడా గట్టి నిఘా ఉంచి సమాచారం సేకరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల్లో నగదు, మద్యం అక్రమ పంపిణీ, బహుమతులను ఓటర్లకు పంపిణీ చేయకుండా ఉండేందుకు ఎన్నికల యంత్రాంగం, పోలీస్‌శాఖ, టాస్ ్కఫోర్స్ బృందాలు డేగ కన్నుతో పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు జాగ్రత్తగా ఉండకపోతే కేసులపాలు కానునా ్నరు.

## ఇది అభివృద్ధికి... అహంకారానికి జరుగుతున్న యుద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

గెలుస్తుందని పువ్వాడ అజయ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రజలకు నా కుటుంబసభ్యుల వలే చూసానని, ఇక్కడ ప్రజలు నా అన్నలు, తమ్ముళ్ళు, అక్కాచెల్లెల్లు అని అన్నారు. నా రాజకీయ జీవితంలో ఎక్కడ కానీ, జిల్లా వ్యాప్తంగా కానీ పని చేసిన అధికారులైన, చిన్నా, సన్నా ఉద్యోగులను సైతం చాలా గౌరవంతో పలకరించానే తప్ప ఎప్పుడు మాటలు తులనాడలేదన్నారు. ఇక్కడ ఒక నాయకుడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోలీసులను జీప్‌ల ముందు పరిగెత్తిస్తా అంటూ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. అప్పుడు అధికారం వచ్చేసినట్లు బావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. నన్ను ఖాసం రజ్వీతో పోల్చడం హాస్యాస్పదంగా ఉందని, ఎక్కడ ఏ అన్యాయం చేశానో రజాకార్ల పాలన ఎప్పుడు చేశానో చెప్పాలన్నారు. నువ్వు అన్న పదానికి దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. నా నిజాయితీ, నా వ్యక్తిత్వం ప్రజలకు తెలుసునని, ఎవ్వరిని ఒక్క పైసా అడగలేదని, ఎవరి దగ్గర ఏమీ ఆశించలేదని, కేవలం అభివృద్ధి, సంక్షేమంపై మాత్రమే దృష్టి పెట్టానని పేర్కొన్నారు. మిమ్మలని నమ్మిన వ్యక్తులను మోసం చేయడంలో మీ కంటే దిట్ట ఎవరైనా ఉన్నారా అని ప్రశించారు. బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని మీకు అని ప్రశ్నించారు. ఒకప్పుడు నాపై ఓడిపోయిన వ్యక్తిని కేసిఆర్ మళ్ళీ దగ్గరకు తీసి మీకు మంత్రి పదవి ఇచ్చి, ఎమ్మెల్సీ ఇచ్చి, పాలేరు ఎప ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించారని, ఏం తక్కువ చేసిందని మీకు అని మండిపడ్డారు. పదవులు అన్ని దర్జాగా అనుభవించి నేడు నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై, ప్రభుత్వంపై ఎలా మాట్లాడగలుగుతున్నారని ప్రశ్నించారు. మీకు పాలేరు టిక్కెట్ ఇవ్వలేదని కేసిఆర్‌ని తిడతావా .. మీకు టిక్కెట్ ఇస్తే మంచి ప్రభుత్వం, ఇవ్వకుంటే కేసిఆర్ ప్రభుత్వం నిరంకుశ ప్రభుత్వమా అని అన్నారు. గోదావరి జలాలతో పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అన్న పెద్ద మనిషి ఖమ్మం ప్రజల కాళ్ళతో ఏం పనో మరి ఆయనకే తెలవాలన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ద్వారా మా నాన్న ప్రతి పుట్టిన రోజు వారి వయస్సు ఎంతో అన్ని లింబ్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ పుట్టినరోజు సందర్భంగా వారికి పువ్వాడ అజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశంలో రోటరి క్లబ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి కార్యదర్శి ముత్తయ్య హరిబాబు, కొండల్‌రావు, మేకల భిక్షమయ్య, వేములపల్లి వెంకటేశ్వరరావు, తవిడిశెట్టి హనుమంతరావు, పోట్ల శ్రీకాంత్, వల్లభనేని రామారావు, పగడాల నాగరాజు, కొండపల్లి శ్రీనివాస్, మాటూరి లక్ష్మీనారాయణ, రామకృష్ణ, ధర్నారావు, తాటిబండ రఘునందర్, కోటేశ్వరరావు, పాలడుగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటే వేయాలి : జిల్లా కలెక్టర్





**బీబీనగర్, అక్టోబర్ 25 ప్రభాతవార్త :** ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే సూచించారు. బుధవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో కేంద్ర బలగాలతో స్థానిక పోలీసులు కలిసి నిర్వహించిన పోలీసు కవాతులో ఆయన డిసిపి రాజేష్ చంద్రతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును విర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా పోలీసు శాఖ, పిఆర్‌పిఎఫ్ బలగాలతో భద్రత కల్పిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా వర్గ విభేదాలు, శాంతి భద్రతలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కల్పిం చడం జరుగుతుం దన్నారు. ఎన్నికల నిబం ధనలను ఎవ్వరైనా అతిక్రమిస్తే సి విజిట్ ఆఫ్ ద్వారా ఫిర్యాదు చేయాలని, వెంటనే చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారంపై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, జి.వీరారెడ్డి, ఆర్డీఓ అమరేందర్, జగన్మోహన్ ప్రసాద్, ఎసిపి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిఓ స్వాతి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, గ్రామీణ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

## సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్

**(మొదటి పేజీ తరువాయి..)**

ద్వారా ప్రజలందరికీ భరోసా కల్పించేందుకు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ సూచనల మేరకు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నుండి ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ పెవిలియన్ గ్రౌండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందికి సహాయంగా ఇప్పటికే ఐదు కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ బలగాలను ఎన్నికల కమిషన్ కేటాయించిందని తెలిపారు.

కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో కలిసి పలు నియోజకవర్గాల్లో ఫ్లాగ్‌మార్చ్ వంటి కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపట్టే తనిఖీల్లోనూ ఈ బలగాలు నిమగ్నం కానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ హరికృష్ణ, డిప్యూటీ కమాండెంట్ జిన్సీ పిలిప్, అసిస్టెంట్ కమాండెంట్ మహ్మద్ ఫైయాజ్, సిఐ స్వామి, కుమారస్వామి, శ్రీహరి, శ్రీధర్, అశోక్ పాల్గొన్నారు.

## 27న పాలేరులో సిఎం కేసిఆర్ సభ

**(మొదటి పేజీ తరువాయి..)**



పాల్గొంటున్నారని, సభకు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మన నియోజకవర్గం అభివృద్ధి చెందాలనేదే తన కోరిక అని అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పాలేరు నియోజకవర్గం మొత్తం దళిత బంధు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామని అన్నారు. నియోజకవర్గంలో మట్టి రోడ్డు అన్నదే లేకుండా చేస్తామన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తామన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారులు పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల అనంతరం వెంకటాయపాలెం మండలం చేస్తామన్నారు. ప్రజలకు ఎవరి మీదైతే నమ్మకం ఉందో వారికి ఓటేసి గెలిపించాలన్నారు.

ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 27న పాలేరులో జరిగే సిఎం సభను జయప్రదం చేయాలన్నారు. పదేండ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లనున్నామన్నారు. తాగేందుకు, వ్యవసాయానికి నీరు లేక నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడేవారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. భక్తరామదాసుతో సాగునీరు, మిషన్ భగీరథతో తాగునీరు సమస్య తీర్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పాలేరులో జరిగే సిఎం సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిపి శ్రీను, ఖమ్మం రూరల్ మండలం బిఆర్ఎస్ మండలాధ్యక్షులు బెల్లం వేణు, ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ జడ్పిసిటి వరప్రసాద్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ మండల కార్యదర్శి నల్లపునేని భాస్కర్‌రావు, పాలేరు బిఆర్ఎన్ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై గట్టి నిఘా

### కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

**సూర్యాపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన ఎన్నికలను నేపథ్యంలో కలెక్టర్ ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, బ్యాంకు ట్రాన్సాక్షన్స్ మానిటరింగ్ సెల్‌లను ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు యస్. పి నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డితో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అంధించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిపై తక్షణమే స్పందించడం జరుగుతుందని అలాగే షాటిలైట్ చానెల్స్‌లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు.

# దళితుల అభివృద్ధి కెసిఆర్ ధ్యేయం

## వైరా నియోజకవర్గాన్ని దళిత బందు పైలట్ ప్రాజెక్టు చేసేందుకు కృషి చేస్తా
## వైరాలో మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో బానోతు మదన్‌లాల్

వైరా రూరల్,అక్టోబర్25,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. బుధవారం వైరాలో పరుచూరి గార్డెన్‌లో జరిగిన వైరా మండల మున్సిపాలిటీ పరిధిలోని మాదిగ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదన్‌లాల్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.



అనంతరం మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబందు పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10లక్షలతో ఆర్థిక చేయూతను అందించి వారి కాళ్ళపై నిలబడే విధంగా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. అదేవిధంగా వైరా నియోజకవర్గాన్ని దళితబబందు పైలట్ ప్రాజెక్ట్‌గా



చేసేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పైలట్ ప్రాజెక్టు ద్వారా దళితబందు అందించేందుకు నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. అదేవిధంగా నిజమైన లబ్ధిదారులకు ప్రజల సమక్షంలోనే ఎంపిక చేసి దళిత బందువును అందించడం జరుగుతుందని మదన్‌లాల్ తెలిపారు. ఎవరు దళారులను నమ్మవద్దని, ఎక్కడైనా దళారులు ప్రభుత్వ పథకాల పేరుతో తప్పుడు విషయాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకొచ్చిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు మరింత ఉపయోగంగా ముందుకు పోతుందని తెలిపారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతానని, మాదిగ జాతి గౌరవాన్ని కాపాడతానని ప్రతిఒక్కరికి అండగా ఉండి అందుబాటులో ఉంటానని అన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మన ప్రక్కనే ఉన్న చింతకాని మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రకటించి దళితబందు అందించిన మహా నాయకుడు కెసిఆర్ అన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మీలో ఒకడిగా మీ కుటుంబ సభ్యులుగా నన్ను అక్కున చేర్చుకొని కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని మదన్‌లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ కమిటీ



సభ్యులు యాతాకుల భాస్కర్‌రావు, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి, తడికమళ్ళ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, చిలకా కోటయ్య, గరికపాడు సర్పంచ్ కోట ఏలీషా, ఆదూరి ప్రేమ్‌కుమార్, దాసరి శ్రీనివాసరావు, వేల్పుల మురళి, నందిగామ మనోహర్, అయినాల కనకరత్నం, మన్నెం సత్యానందం, మోటపోతుల సురేష్, అప్పం సురేష్, కామినేని శ్రీనివాసరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య చిరస్మరణీయుడు జక్కా

బోనకల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పని చేసి జక్కా నాగభూషణం నిత్య చిరస్మరణీయుడయ్యాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొనియాడారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సంస్మరణ సభకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా కూనంనేని పాల్గొని మాట్లాడుతూ పూటకో పార్టీ మారే ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతాల కోసం కడవరకు పని చేసిన నాయకులు చాలా అరుదుగా ఉంటారన్నారు. అటువంటి వారి జాబితాలో నాగభూషణం ఒకరన్నారు. 1972వ సంవత్సరంలో



సిపిఐలో సభ్యత్వం తీసుకున్న ఆయన మరణించే వరకు కమ్యూనిస్టుగా అంటే దాదాపు 5 దశాబ్దాలుగా సిపిఐ కార్యకర్తగా కొనసాగడం అభినందనీయమన్నారు. గ్రామస్థాయిలో సిపిఐ నాయకుడి సంస్మరణ సభలో అన్ని పార్టీల నాయకులు పాల్గొనడం ప్రజలు కూడా పార్టీలకతీతంగా పాల్గొనడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. నాగభూషణ ఎప్పుడైనా కనిపించినా చిరునవ్వుతో మందలించేవాడని, అందరితో కలివిడిగా కుటుంబ సభ్యుడిలా



వ్యవహరించే వారన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ తాను యువజన సంఘం నాయకునిగా ఉన్న సమయంలో నాగభూషణంతో పరిచయం ఏర్పడిందన్నారు. కమ్యూనిస్టుల కాలం నడుస్తున్న కాలంలోనూ, కమ్యూనిస్టులకఉ గడ్డు పరిస్థితులు ఏర్పడిన కాలంలోనూ ఆయన మొక్కవోని దీక్షతో పని చేసే వారని ఆయన గుర్తు చేశారు. ముష్టికుంట్ల గ్రామంలో ప్రతి కుటుంబంతో ఆయనకు విడదీయరాని బంధం ఉందన్నారు. కమ్యూనిజం అన్నా, కమ్యూనిస్టులు అన్నా ఆయనకు ఎనలేని అభిమానం ఉందన్నారు. గ్రామంలో, మండలం లో జిల్లాలో కమ్యూనిస్టుల ఐక్యత కోసం పాటు పడేవారన్నారు. గ్రామస్థాయిలో కమ్యూనిస్టు నాయకుడిగా పని చేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. అసలు మీ పార్టీ ఉన్నదా.. మీ పార్టీలు అధికారంలోకి వస్తాయా



అన్న వారికి నాగభూషణం దీటైన సమాధానం ఇచ్చేవరన్నారు. మారిన ప్రపంచీకరణ ప రిస్థితుల



కారణంగా ఓట్లు, సీట్లు రూపంలో కమ్యూనిస్టులు లేకపోయినా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జరిగే పోరాటంలో మాత్రం ముందు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏపూరి రవీందర్‌బాబు, మందడపు రాణి, జిల్లా సమితిసభ్యులు తూము రోషన్ కుమార్, పావులూరి మల్లిఖార్జునరావు, గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూసరి శ్రీరాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పంది లింగయ్య, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,వ బిజెపి రాష్ట్ర సమితి సభ్యులు బోళ్ల భిక్షపతి, ముష్టికుంట్ల గీత పారిశ్రామిక సహకార సంఘం చైరనమన్ దారగాని నాగేశ్వరరావు, రజక సంఘం జిల్లా కన్వీనర్ తమ్మారపు భద్రయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, ఆకెన పవన్, నాయకులు పారుపల్లి నర్సింహారావు, వంగాల నర్సింహా, సిపిఎం నాయకులు బంధం శ్రీనివాస రావు, బోయినపల్లి వీరబాబు, టిడిపి నాయకులు బంధం రంగయ్య పాల్గొన్నారు.

**నివాళ్లర్పించిన ప్రముఖులు** :సిపిఐ నాయకులు జక్కా నాగభూషణం దశదిన కర్మ సందర్భంగా జడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం, కాంగ్రెస్ నాయకురాలు మల్లు నందిని, తదితరులు నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## నేరాలు-దారుణాలు

# సునీల్‌రెడ్డికి మళ్లీ అన్యాయం జరుగుతుందా

**- సునీల్ వెంటే నడుస్తామంటున్న కార్యకర్తలు**

**- టికెట్ విషయంలో దోబూచులాడుతున్న అధిష్టానం**

**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలో ఏమాత్రం పట్టులేని భారతీయ జనతాపార్టీని నేడు అధికార ప్రతిపక్ష పార్టీలను ఢీకోనే స్థాయికి క్షేత్రస్థాయిలో నుండి పైకి తీసుకవచ్చిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డికి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయించటంలో మీనవేషాలు లెక్కిస్తుండటాన్ని బిజెపి కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతు న్నారు. సునీల్‌రెడ్డి అదికార బిఆర్ఎస్ పార్టీ నుండి రాజీనామా చేసి భారీ స్థాయిలో కార్యకర్తలతో



బిజెపిలో చేరిన నాటి నుండి సునీల్‌రెడ్డి మంథని నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయటంతో పాటు గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఏర్పాటుచేసి కార్యలను సమీకరించుకుంటూ నేడు అధికార, ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా ప్రత్యామ్నాయ శక్తిగా ఎడిగారు. పార్టీ పెద్దల అశీర్వదాలతో మంథని నియోజకవర్గంలో అటవీప్రాంత గ్రామాల్లో పాదయాత్రలుల నిర్వహించి ప్రజల్లోకి బిజెపి పార్టీ చేస్తున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం చేసిన అబివృద్ధి పనులు వివరించారు. నియోజకవర్గంలోని 228 బూత్‌కమిటీలకు సభు ్యలను నియమించి వారికి పోలింగ్ సమంయలో ఏవిధంగా వ్యవహరించాలో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. నియోజకవర్గంలో బిజెపి క్యాడర్‌ను పూర్తిస్థాయిలో బలోపేతం చేయటంతో పాటు అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల నుండిఅనేక మంది నాయకులనుల కార్యకర్తలను బిజెపిలోకి తీసుకవచ్చి పార్టీని బలోపేతం చేశారు. ఇటీవలి కాలంలో బిజెపిలో మహిళలు వందలాదిమంది చేరుతుండటంతో పార్టీలో నూతన ఉత్తేజం వెల్లివిరిసింది. అంతకు ముందు తెలంగాణ ఉద్యమం సమయంలో టిఆర్ఎస్ లో ఉన్న సునీల్‌రెడ్డి గ్రామ గ్రామాన టిఆర్ఎష్ జండాలను ఎగురవేయటంతో పాటు నియోజవర ్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వేత్తున ఎగిసి పడేలా చేశాడు. ఆనాడు అధికార కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని నియోజకవర్గంలో టిఆర్ఎస్‌ను బతికించి ఉద్యమంలో ముందువరుసలో నిలబడ్డారు. కాగా తీరా ఎన్నికల సమయంలో సునీల్‌రెడ్డికి అధిష్టానం టికెట్ కేటాయించ కుండా ప్రజారాజ్యం పార్ట ీ నుండి టిఆర్ఎస్‌లో చేరిన పుట్ట మధకు టిఆర్ఎస్ టికెట్ కేటాయించి సునీల్‌రెడ్డికి అన్యాయం చేశారు. సునీల్‌రెడ్డికి ఒక్క సారి ఓటు వేసి చూద్దాం అనే స్తాయికి ప్రజలు సానుభూతితో ఉన్నారు. పార్టీకి వెట్టిచాకిరి చేయించుకుని తీరా టికెట్ మరోకరికి కేటాయించటం తో నిరాశ చెందిన సునీల్‌రెడ్డి కొంత కాలం మౌనంగా ఉన్నారు. తిరిగి టిఆర్ఎస్ పార్టీలో అడపాదడపా కార్యక్రమాల్లో మనసు చంపుకుని పాల్గొన్నాడు, తనకు రాజకీయ భవిష్యత్తు టిఆర్ఎస్ లో ఉండదని భావించి రాజీనామా చేసి బిజెపి చేరాడు. బిజెపిలో చేరిన సమయంలో మంథని నియోజకవర్గంలో పార్టీ ప్రభావం ఏ మాత్రం లేదు. జీరో స్తాయిలో ఉన్న పార్టీని నేడు ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంలా బిజెపి పార్టీని నిలబెట్టాడు. తీరా ఎమ్మెల్యే టికెట్ విషయం వచ్చేసరికి పార్టీ అధిష్టానం సునీల్‌రెడ్డి కి టికెట్ కేటాయించటానికి మీనమేషాలు లెక్కిస్తున్నారు. సునీల్‌రెడ్డి కి టికెట్ కాకుండా ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన చలా ్ల నారాయ ణరెడ్డికి టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతుందటంతో సునీల్‌రెడ్డి అభిమానులు కార్యకర ్తలు తీవ్ర నిరాశకు లోనైనారు. సునీల్‌రెడ్డి కి మంథని నుండి బిజెపి టికెట్ ను అధిస్టానం కేటాయించకుండా మరోకరికి కేటాయిస్తే తమ నిర్ణయం మరోలా ఉంటుందని పార్ట ీ క్యాడర్ బహిరంగా చెపుతున్నారు. తనకే టికెట్ వస్తుంది అధిష్టానంపై నమ్మకం ఉంది.

**చందుపట్ల సునీల్‌రెడ్డి...:**

మంథని నియోజకవర్గం నుండి బిజెపి టికెట్ తనకే వస్తుందని తనకు పార్టీ అధిష్టానంపైన పూర్తి నమ్మకం ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి తెలిపారు. గతంలో తాను టిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలో క్షేత్రస్థాయి నుండి పైకితీసుకరాగా తీరా సమయానికి టిఆర్ఎస్ అదిష్టానం టికెట్ మరొకరికి అమ్ముకుందని కుటుంబ పాలన కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ లాగా జాతీయపార్టీ బిజెపి ఉండదని అధిష్టానం పెద్దల సూచనల మేరకే తాను నియోజకవర్గంలో ఉంటూ పార్టీని ముందుకు తీసుకవచ్చానని నేడు ప్రధానపార్టీలకు బిజెపి ప్రత్యామ్నాయంగా తయారైందని ఆయన అన్నారు. తనకు పార్టీ అధిష్టాన టికెట్ కేటాయిస్తుందని మంథనిలో బిజెపి జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




# మీతో నేను ఉన్నా.. కలిసి కట్టుగా పనిచేద్దాం

## -చర్ల కాంగ్రెస్ నాయకులకు బాలసాని భరోసా

చర్ల, ప్రభాతవార్త :

ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణకు చర్ల మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం వెంకటాపురంలోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా బాలసాని మాట్లాడుతూ .. గత 35 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు మనస్థాపానికి గురైన సందర్భం లేదని, 30 ఏండ్ల పాటు ఖమ్మంలో స్థిర నివాసం ఏర్పరుచుకుని ఉన్న భద్రాచలం నియోజకవర్గాన్ని ఏనాడు మరువలేదన్నారు. భద్రాద్రి రాముడికి లక్ష్మణుడు ఎంతటి వాడో అలాగే ఈ నియోజకవర్గం భద్రాద్రి రాముడు అయితే తాను లక్ష్మణుడిలా అన్ని వేళలా అంటిపెట్టుకుని కార్యకర్తలకు భరోసాగా



ఉన్నానని అన్నారు. తనను రాజకీయంగా సమాధి చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుట్ర పన్నారని, అందులో భాగంగానే తనను భద్రాచలం నియోజకవర్గ బాధ్యతల నుండి తప్పించడం జరిగిందన్నారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన తరుణంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ చేరికల కో.కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నా నివాసానికి వచ్చి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. నేను ఏ పదవిని ఆశించి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళలేదని, నియోజకవర్గ ప్రజల కోసమే పార్టీ మారానని అన్నారు. పదవులు నా కేమి కొత్త కాదని అన్నారు. నాపై అభిమానంతో ఇక్కడికి వచ్చిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఈ నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా తోడుంటానని, కలిసి కట్టుగా పనిచేద్దామని అన్నారు. బాలసానిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, బండారు రామకృష్ణ, జడ్పీటీసీ ఇర్ప శాంత, దేవభక్తుని రామకృష్ణ, రౌతు నర్సింహారావు, భద్రాచలం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సరెళ్ల నరేష్, ఉప్పలగూడెం సర్పంచ్ ఎలకం నరేంద్ర, సుబ్బంపేట మాజీ సర్పంచ్ కాక నర్సి రత్నకుమారి, మేడిచర్ల కుమార్, అలవాల బాలు, సుందరి సురేష్, బోర పెద్దిరెడ్డి, ఆవుల పుల్లారావు, దోమల రవికాంత్, గుండెపూడి భాస్కరరావు, గుండెపూడి సతీష్, చీమకుర్తి వీరభద్రం, పాలెం నాగరాజు, రత్నాజీ, ఎర్రంకి రామారావు, బసవయ్య, అడబాల సురేష్, గుండెపూడి సతీష్, తదితరులు ఉన్నారు.

## అడవిరామారంలో పర్యటించిన డా.తెల్లం

### -స్థానికుడిని వచ్చే ఎన్నికల్లో గెలిపించండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి డా.తెల్లం వెంకట్రావు బుధవారం దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన అడవిరామవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా



గ్రామస్తులు డా.తెల్లం వెంకట్రావుకు స్వాగతం పలికారు. ప్రజలతో ఆయన మాట్లాడుతూ .. స్థానికుడినైన నన్ను వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గెలిపించాలని, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువ అవుతున్నాయో లేదోనని అడిగి తెలుసుకున్నారు. అలాగే లచ్చిగూడెం గ్రామంలోని నూతనంగా ఆ గ్రామస్తుడు కుంజా కళ్యాణ్ నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నెం సత్యాలు, కణితి రాముడు, లచ్చిగూడెం సర్పంచ్ చంటి, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి ఊరేగింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుమ్ము గూడెం మండ లంలోని శ్రీఆత్మారామ చంద్ర స్వామి వారిదేవాలయంలో కొలువై ఉన్న అమ్మవారిని నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా దుమ్ముగూడెం పురవీధుల్లో వైభవంగా అమ్మవారిని ఊరేగించారు. గ్రామంలో అమ్మవారిని గడపగడపకు ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మంగళహారుతులు ఇచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లక్ష్మీనగరం గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నవరాత్రులను నిర్వహించుకుని అమ్మవారిని లక్ష్మీనగరం గ్రామపురవీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు.

**-ములకపాడులో అన్నదానం**

శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ములకపాడు గ్రామంలోని ఆటో యూనియన్ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను చిత్రకూట మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంకు చెందిన బల్లే సత్యనారాయణ,ధనలక్ష్మి దంపతులు రూ.1,11,123ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈమె ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.



## యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మర్రికుంట గ్రాయ యువతకు బుధవారం నూతన పోలీసు స్టేషన్‌లో వాలీబాల్ కిట్లను బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్, అదనపు ఎస్సై నాగభిక్షంలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ .. యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి చెడు వ్యసనాలకు లోబడకుండా చేస్తాయని అన్నారు.

## ముగ్గురు బైక్ దొంగలు అరెస్ట్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం వెంకటేశ్వర కాలనీకి చెందిన అరికల రాజా శేఖర్ అనే వ్యక్తి తన యెక్క పల్సర్ కంపెనీకి చెందిన 150సీసీ బైక్‌ను తన ఇంటి ముందు నిలిపి ఉంచగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదులో భాగంగా బుధవారం పారెస్ట్ చెక్‌పోస్ట్ నందు వాహనాలు తనిఖీ చేశారు. భద్రాచలం వైపు నుండి సారపాక వైపు పల్సర్‌బైక్ పై వెళ్తున్న బానోత్ మోహన్ అనే వ్యక్తిని ఆని వాహన పత్రాలను చూపమని అడగగా అతను పొంతలేని సమాదానాలు చెప్పడంతో అదుపులోనికి తీసుకొని విచారించారు. అది దొంగిలించిన వాహనం అని చెప్పగా అక్కడ అందుబాటులో ఉన్న వ్యక్తుల సమక్షంలో వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ నాగరాజురెడ్డి తెలియజేశారు. అతనితో పాటు దొంగతనమునకు పాల్పడిన వారిలో తుర్రం వెంకటేశ్వర్లు, బోయిని దుర్గప్రసాద్, తుర్రం యుగంధర్ అనే వ్యక్తులు పరారిలో ఉన్నారని, పట్టుబడిన వ్యక్తిని కోర్ట్ నందు హాజరు పరిచటం జరిగిందని తెలియజేశారు.

## చర్ల బీఆర్ఎస్ నాయకులతో సమావేశమైన డా.తెల్లం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు ఇంటి వద్ద ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతున్న కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోల్ శెట్టి రంగారావు, రమేష్ గౌడ్, చర్ల మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ కోందడరామయ్య, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కోసరాజు రాజా, అధికార ప్రతినిధి ఇరసవడ్ల రాము, ఎస్టీ సెల్ అధ్యక్షులు కాపుల నాగరాజు, ఎంపీటీసీ మీడియం శోభారాణి, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, తిప్పాపురం సర్పంచ్ కన్నరావు, ఆర్ కొత్తగూడెం మాజీ సర్పంచ్ తుర్రం రవి, సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి, ముప్పిడి సోమరాజు, తోటమల్ల రవి, బోళ్ళ వినోద్, తడికల బుల్లెబ్బాయి, కుప్పల నిరంజన్, దుబ్బ సమ్మయ్య, సోమయ్య, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు పాల్గొనడం జరిగింది.

## ఒక్కసారి ప్లీజ్....

# ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మీ వానిగా ఉంటూ అభివృద్ధికి కృషిచేస్తా

### -నాలుగేళ్ళు జడ్పీఛైర్మన్‌గా మధిర అభివృద్ధి చేసా-మద్దతుగా నిలిచి గెలిపించాలని 'లింగాల'విన్నపం





మధిర,అక్టోబర్25ప్రభాతవార్త

సామాన్యకుటుంబం నుండి వచ్చిన తాను ఈప్రాంతప్రజల కష్టసుఖాలు సమస్యలు తెలిసినవాడిగా మరోసారి మీముందుకువచ్చానని తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మీతోనే ఉంటూ మీకోసం పనిచేస్తానని, ఈప్రాంత సమగ్రాభివృద్ధిలో బాగస్వామినౌతానని జడ్పీఛైర్మన్,బిఆర్ఎస్అభ్యర్థి లింగాలకమల్‌రాజ్ కోరారు. బుధవారం నెమలి వేణుగోపాలస్వామి ఆలయంలో విత్తనాభివృద్ధిసంస్థ ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, ముఖ్యనాయకులతో కలిసి ఆయన ప్రత్యేకపూజలు చేసారు. అనంతరం మధిర మండలం రామచంద్రాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ఈవిడతజరుగబోయే ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులోనే ఉండే వ్యక్తిగా తనపట్ల ప్రజలు మద్దతుగా నిలవనున్నారన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మధిర చేసింది శూన్యమని, కనీసం మధిరప్రజలకు కనిపించను కూడా లేడని విమర్శించారు. సిఎం కెసిఆర్ జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా ఇచ్చిన అవకాశంతో ప్రభుత్వ తోడ్పాటుతో సుమారు రూ.100కోట్లతో నాలుగేళ్ళుగా ఈప్రాంత అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసానన్నారు. కరోనా సమయంలో ప్రజలమధ్యనే ఉంటూ వారికి వైద్యసేవలను అందించి తానున్నామన్న భరోసాను ప్రజలకు కల్పించామన్నారు. తన ప్రజాప్రతినిధిగా తన పనిని, విశ్వసనీయతను గుర్తించి మరోమారు ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు అవకాశం కల్పించారన్నారు. సామాన్యుడినైన తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే బంగారుతెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న భగీరథుడు సిఎం కెసిఆర్ టీంలో సభ్యునిగా మధిరకు సుపరిపాలనను, సమగ్రాభివృద్ధికి కృషిచేస్తాననన్నారు. ఆకాంక్షతో ప్రజలు ఉన్నారన్నారు. 2014కు ముందు, తరువాత తెలంగాణ ప్రాంత అభివృద్ధిని ప్రజలు గమనించాలని, గ్రామాలలో పట్టణాలలో మౌళికసదుపాయాల కల్పనతో పాటు అన్నివర్గాలప్రజల సంక్షేమానికి చిత్తశుద్ధితో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. సిఎం కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే ఎన్నికల్లో రాష్ట్రంలో,మధిరలో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. కొండబాలకోటేశ్వరరావు మాట్లాడుతూ కమల్‌రాజ్ గెలుపుద్వారానే మధిర అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ 6గ్యారెంటీలతో ప్రజలముందుకు వస్తున్నదని,గ్యారంటీలేని పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీప్రభుత్వం ప్రజలకు అందించే మ్యానిఫెస్టోను సిఎం విడుదలచేసారని, దీనిపై ప్రజల్లో పూర్తివిశ్వాసం ఉన్నదన్నారు. మధిర నియోజకవర్గంలో పార్టీ బలం అదనమైందన్న ఆయన పార్టీ గెలుపుకోసం ప్రతిఒక్కకు బాద్యతాయుతంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు గుర్రంరామారావు, చిత్తారునాగేశ్వరరావు, రంగిశెట్టికోటేశ్వరరావు, బిక్కిప్రసాద్, శీలంవెంకటరెడ్డి, నర్పంచ్ నర్సింహారావు, రావూరిశ్రీనివాసరావు, కనుమారివెంకటేశ్వరరావు, తాళ్ళూరిహరీష్ తదితరులున్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భట్టి సతీమణి నందిని పూజలు

ఎర్రుపాలెం,అక్టోబర్ 25, ప్రభాతవార్త :

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తరితరులు ఉన్నారు.



## నిబద్ధత కలిగిన మార్క్సిస్టు సత్యం



చింతకాని, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి కడవరకు నిబద్ధత కలిగిన మార్క్సిస్టు నాయకుడిగా మిడిదోడ్ల సత్యం తన జీవితం గడిపారని సిపిఐఎం జిల్లా నాయకులు సామినేని రామారావు, పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మిడిదొడ్ల సత్యం ప్రథమ వర్ధంతి బుధవారం రాత్రి పాతర్లపాడు లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సామినేని రామారావు, మడిపల్లి గోపాలరావు లు మాట్లాడుతూ సత్యం నిరాడంబర జీవితాన్ని గడిపి నేటితరం నాయకులకు ఆదర్శంగా నిలిచారని, పార్టీ కార్యకర్తలు సత్యం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి పార్టీ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం పని చేశాడని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడానికి స్థానిక నాయకులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. నివాళులర్పించిన వారి పార్టీ సీనియర్ నాయకులు కొంద్రు జనకిరామయ్య శాఖ కార్యదర్శి కాటబత్తిని వీరబాబు నెల్లూరు వెంకటేశ్వర్లు, పంగా గోపయ్య కొత్తపల్లి వెంకటేశ్వర్లు టేకుమట్ల పుల్లయ్య ఒల్లంకొండ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎంపీడీవోగా ఎం.డీ.నిరంజన్

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీ.యాదగిరి సెలవులపై వెళ్తునందున ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వలిగొండ మండల ప్రజాపరిషత్ సూపరింటెండెంట్ ఎం.డి.నిరంజన్ పరిపాలన సౌలభ్యం కొరకు ఎంపీడీవో పూర్తి అదనపు బాధ్యతలను చేపట్టారు.

## స్వామిగౌడ్‌కు ప్రముఖుల నివాళి

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని నెమలికాల్వ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త సీనియర్ రాజకీయ నాయకుడు వంగాల స్వామిగౌడ్ అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. స్వామిగౌడ్ 10 జూన్ 1951లో రామన్నపేటలో జన్మించారు. ప్రాథమిక విద్య రామన్నపేటలో చదువుకుని, ఇంటర్, డిగ్రీ హైద్రాబాద్‌లో చదివారు. ఆయనకు ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. 1984లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి 6 సంవతసరాలు జిల్లా పార్టీ పగ్గాలు చేపట్టారు. గతంలో హుజూర్‌గనర్ శాసనసభ్యుడిగా పోటీ చేసి ఓడిపోయారు. 1992లో మిర్యాలగూడ నుండి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి చొరవతో 1994లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం 7 సంవత్సరాలు ఉమ్మడి నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారు.

బుధవారం స్వగ్రామం నెమలికాల్వలో జరిగిన అంత్యక్రియలకు కూదూర జానారెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జడ్పీఛైర్మన్ ఎలిమినేటి సందీర్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, చెరుకు సుధాకర్, మాజీ జస్టిట్ వంగాల ఈశ్వరయ్యగౌడ్‌లు ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వంగాల స్వామిగౌడ్ అంత్యక్రియలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కలుసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనంద పరవశ్యం చెందారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు. అభిమానులు, వంగాల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## స్ట్రాంగ్ రూంకు చేరిన ఇవిఎంలు

మధిర,అక్టోబర్25ప్రభాతవార్త



శాసనసభ ఎన్నికల నేపధ్యంలో పోలింగ్ ప్రక్రియకు ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు బుధవారం మధిరకు చేరుకున్నాయి. మధిర మండల పరిధిలోని ఖాజీపురం గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలలో వీటిని భద్రపరిచేందుకు ఏర్పాటుచేసారు. ప్రత్యేక భద్రతతో ప్రాంగణానికి చేరుకున్న వాహనంలోని ఇవిఎంలను మధిర సహాయరిటర్నింగ్ అధికారి ఖమ్మం ఆర్డీవో గణేష్, ఇతర అధికారులు, పలువురు రాజకీయపార్టీల నాయకుల సమక్ష్యంలో తెరిచి స్ట్రాంగ్‌రూంకు తరలించారు. కళాశాల వద్ద ప్రత్యేక భద్రతను ఏర్పాటుచేయడం జరిగిందని ఆర్వో తెలిపారు.

## నేడు కాంగ్రెస్‌పార్టీ భారీ మోటార్‌సైకిల్‌ర్యాలీ

### -జమలాపురం నుండి బోనకల్ వరకు

### -పాల్గొననున్న భట్టి,తుమ్మల,పొంగులేటి

మధిర,అక్టోబర్25ప్రభాతవార్త

మధిర నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం మండలం జమలాపురం నుండి కాంగ్రెస్‌పార్టీ భారీ మోటార్‌సైకిల్‌ర్యాలీని నిర్వహించేందుకు సిద్దమైంది. ఈర్యాలీలో మధిర ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్కతో పాటు మాజీ మంత్రితుమ్మలనాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డితో పాటు పలువురు పాల్గొననున్నారు. జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమయ్యే ఈర్యాలీలో బాగంగా ముఖ్య నాయకులు కార్నర్ మీటింగ్‌లలలో ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. పొంగులేటి,తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు, అభిమానులు పెద్దఎత్తున ఈకార్యక్రమంలో బాగంగా చేరికలతో పాటు శ్రేణులను సమన్వయం చేసేదిశగా నాయకత్వం ఏర్పాట్లు చేస్తున్నారు. మధిర నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి భట్టివిక్రమార్క గెలుపుకై కొనసాగనున్న ప్రచారంలో బాగంగా పార్టీ కొత్తపాత శ్రేణుల్లో నెలకొన్న నిస్తేజాన్ని తొలగించి ఉత్సాహాన్ని నింపేదిశగా ఈకార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## తండ్రి గెలుపుకోసం తనయుడు సూర్య ప్రచారం



మధిర,అక్టోబర్25ప్రభాతవార్త

మధిర ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క మరోమారు గెలుపుసాధించాలని ఆకాంక్షిస్తూ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారంలో ఆయన తనయుడు మల్లుసూర్యవిక్రమాదిత్య పాల్గొంటున్నారు. బుధవారం పట్టణంలోని పలువార్డుల్లో పార్టీ ముఖ్యనాయకులతో కలిసి తను పార్టీ ఆరుగ్యారెంటీల ప్రచారకరపత్రాలను పంపిణీచేస్తూ కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలవాలని, భట్టివిక్రమార్కను గెలిపించాలని అభ్యర్ధించారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం హాయాంలోనే మధిర అభివృద్ధికి కృషిజరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలకు ఇచ్చిన హామీలైన గ్యారంటీ స్కీంలను అమలుచేయడం జరుగుతుందన్నారు. భట్టివిక్రమార్కను మరోమారు గెలిపిస్తే ప్రభుత్వంలో కీలకభూమిక పోషించడం ద్వారా ఈప్రాంత సర్వతోముఖాభివృద్ధికి కృషిజరుగుతుందని సూర్యవిక్రమాదిత్య వివరించడం జరుగుతున్నది. ముఖ్యనాయకులు రంగాహనుమంతరావు, వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి, కోనాధనికుమార్, కర్నాటిరామారావు, అద్దంకిరవి, తూమాటినవీన్‌రెడ్డి, చల్లాశ్రీనివాసరెడ్డి, తలుపులవెంకటేశ్వర్లు తదితరులున్నారు.




## చెత్తను తడి, పొడిగా సేకరించాలి

### ఎంపిఓ వెంకటేశ్వరరావు

పినపాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి, పొడిగా సేకరించిన తర్వాతనే డంపింగ్ షెడ్లకు తరలించాలని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు కార్యదర్శులను ఆదేశించారు. పలు గ్రామ పంచాయతీల్లో బుధవారం పర్యటించిన ఆయన సిబ్బంది నిర్వహిస్తున్న పనులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్తను తడి, పొడిగా కలిసి సేకరించకుండా విడివిడిగా డబ్బాల్లో వేరు చేసి ఇంటికి వచ్చే పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. చెత్తను వేరు చేసి ఇంటి యాజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను వర్మీ కంపోస్టుకు, పొడి చెత్తను అట్ట ముక్కలు, డబ్బాలు మిగిలిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. పంచాయతీల స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పారిశుధ్య తనిఖీలో చెత్త వేరు చేయకుండా తీసుకెళ్లే సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా 100 శాతం చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## 80 ఏండ్లు నిండిన వారికి ఓటు ఇంటి నుంచే

### తహసీల్దార్ వీరభద్రం ప్రసాద్

పినపాక, అక్టోబర్ 25, ప్రభాతవార్త



నవంబర్ 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులు, 80 ఏండ్లు పైబడిన వృద్ధులు తమ ఓటు హక్కును ఇంటి వద్ద నుంచే వినియోగించుకునే అవకాశం కేంద్ర ఎన్నికల సఘం కల్పిస్తుందని, తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. ఇటీవల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ విధానం విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టిందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం మండలంలో 25, 703 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 12, 547, మహిళలు 13,156 ఉన్నారన్నారు. దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలక రాలేని వారి కోసం ఇంటి వదనదనే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామని, దీనికి సంబంధించి గ్రామాల వారీగా అధికారులు వివరాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు.

## పొట్టిగుట్టలో నూతన కాంగ్రెస్ యూత్ కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండల పొట్టిగుట్ట గ్రామ పంచాయతీ కాంగ్రెస్‌పార్టీ యూత్ కమిటీని మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహ జూనియర్ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపీటీసీ వీర్యనాయక్ ఆధ్వర్యంలో బుధవారం పొట్టిగుట్ట తండా గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ యూత్ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడుగా జాటోతు వినోద్, ఉపాధ్యక్షుడుగా ధరావత్ మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

- పథకాలను ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి

జనగామ, అక్టోబరు 25 ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని సిద్దిపేట రోడ్డువైపు ఉన్న ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో చేర్యాల, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన మండల ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు.



ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ టికెట్‌పై రాష్ట్రపార్టీకి మెమోరాండం ఇవ్వడానికి తరలిన బీజేపీ నేతలు

జనగామ, అక్టోబరు 25 ప్రభాతవార్త :



జనగామ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డిపేరు ప్రస్తావన రావడంతో నైరాశ్యానికి గురైన బీజేపీ కార్యకర్తలు బుధవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీసీ సంఘాలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకుని బేజాడి బీరప్ప అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం మరోసారి పునరాలోచించాలని కార్యకర్తల అభిప్రాయానికి నాయకుల మాటకు విలువనిచ్చి బేజాడి బీరప్పను అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానానికి విజ్ఞప్తిచేశారు. పార్టీ అభివృద్ధికోసం క్షేత్రస్థాయిలో బేజాడీ బీరప్ప సేవలు జనగామ ప్రజానీకానికి తెలుసు అని, కేవలం లాబీయింగుల ద్వారా కేవలం టికెట్ తెచ్చుకున్న దశమంత్‌రెడ్డికి కనీసం గ్రామాల పేర్లు, కార్యకర్తలు కూడా తెలియదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆయన అభ్యర్థిత్వాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని బీజేపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తామని అవసరమైతే రాష్ట్రపార్టీ దృష్టికి కూడా ఈవిషయమై కలుస్తామని కరాఖండిగా చెబుతున్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, గ్రామశాఖ అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కురుమలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని గన్‌పార్క్‌వద్ద నిరసన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అసెంబ్లీ ముందు అమరవీరుల స్థూపం వద్ద కురుమ యువచైతన్య సమితి ఆధ్వర్యంలో కురుమలకు అన్నిపార్టీలు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని బుధవారం నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొరిగె నర్సింహ్ కురుమ మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పిన బీజేపీ కురుమలకు ఒక్క టికెట్ ఇవ్వకపోవడం విడ్డూరం అన్నారు. కురుమలకు టికెట్లు ఇవ్వకుంటే బీజేపీ సభలలో నల్లజెండాలతో నిరసన చెబుతామని అన్నారు. కార్యక్రమంలో కెవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల రమేష్ కురుమ, జిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం కురుమ, రాజ్‌కుమార్, కెవైసీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్ కురుమ, ఉబ్బిటి సత్యం, జోగు సోమయ్య, కట్ట సాయికుమార్, చిందం రాజ్, కెవైసీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బిటి సత్యం, మిర్యాల సాయికుమార్, గొడిచర్ల శ్రీశైలం, భోజన సాయిరాం ఒక్క కన్నీతదితరులు పాల్గొన్నారు.



## నియోజక వర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమావేశం

చిల్పూర్, అక్టోబరు 25 ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్‌పార్టీ నేతలకు లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు అవుతున్నట్లయితే ఎన్నికలనుంచి విరమించుకుంటానని సవాల్ విసిరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ మేనిఫెస్టోను తయారు చేస్తున్నామని, ఈనెల 28న స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం జరుగుతుందని, సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు, జిల్లా మంత్రులు దయాకర్‌రావురావు, సత్యవతిరాథోడ్, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు రాజయ్య, అరూరి రమేష్, ఎమ్మెల్సీలు పల్లారాజేశ్వర్‌రెడ్డినడ, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, సంగారెడ్డి సుందర్‌రాజ్, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తదితరులు హాజరవుతున్నారన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన తోటిమిత్రులు

దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరి పాఠశాలలో 2006-07 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికిచెందిన బొల్లోజు శోభారాణి కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వెంకటచారితో వివాహం కాగా, ఐదునెలల క్రితం శోభారాణి మరణించగా విషయం తెలుసుకున్న తోటిమిత్రులు బుధవారం వారి ఇంటికి వెళ్లి శోభారాణి కుమారైకు రూ.50వేలు అందచేసి వారి మనవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కోనేటి యాకస్వామి, బురుగు ప్రవీణ్, గంగాపురం హరీష్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో 24 గంటల వైద్యం అందుబాటులో ఉండేలా చూస్తాం

**- సింగభూపాలెం చెరువుకు కోట్ల రూపాయల డబ్బు ఖర్చు చేసినా ఫలితం శూన్యం**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. బుధవారం మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాఘవాపురం, మాలబంజర, గొల్లగూడెం తదితర గ్రామాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... మండలంలో సాయంత్రం నాలుగు దాటితే ప్రభుత్వ వైద్యం అందడం లేదని రాత్రి సమయాల్లో అత్యవసరంగా వైద్యం అవసరం వస్తే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటారని, అదే విధంగా సుమారు రూ.24 కోట్ల రూపాయలతో నిర్మించిన సింగభూపాలెం చెరువు వల్ల రైతులకు పెద్దగా ఒనగూరింది ఏమీ లేదని కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినా, అధనంగా ఒక ఎకరానికి కూడా నీరు అందడం లేదన్నారు. కోట్ల రూపాయల కాంట్రాక్ట పవనులు దక్కించుకున్న వారు పనులను అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చాక భూమిలేని ప్రతీ నిరుపేద కుటుంబానికి ఎకరం సాగుభూమి ఇస్తామని వరి పండించే పేద రైతులకు ఉచిత బోరు, 3000 మద్దతు ధరను అందజేస్తామని ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల వడ్డీ లేని వ్యవసాయ రుణాలు, ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో రుణాలు అందజేస్తామని, ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పోడు భూములకు పట్టాలిస్తామని, అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండేటి ఆదినారాయణ, సిద్దల నాగేష్, గుండేటి నాగరాజు, మురిపిటి సర్వయ్య, తాళ్లూరి వస్తాజ్, మొరిపెట్టి దుర్గారావు, తరగం రవీందర్, సిద్దల వంశీలు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

*చంద్రుగొండ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



సైబర్ నేరాలపై చంద్రుగొండలో బుధవారం పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. చరవాణిలో వచ్చే ప్రతీ మెసేజ్‌ని క్లిక్ చేయరాదని, ఆధార్‌కార్డు నంబర్, బ్యాంకు ఖాత నంబర్, ఓటీపీ నంబర్లు ఎవరికీ చెప్పరాదని వారు ప్రజలకు తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌లు చేసి బానయంకు ఖాతాల సమాచారం అడుగుతారని ఎవరు తొందరపడి సమాచారం ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి బాల్య స్నేహితుల ఆర్థికసాయం

*ములకలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :*



మిత్రుని కుటుంబసభ్యులకు బాల్యమిత్రులు ఆర్థికసాయం అందించిన సంఘటన మాధారంలో బుధవారం జరిగింది. మాధారం గ్రామానికి చెందిన కందుకూరి బాబూరావు కిడ్నీ సంబంధిత వ్యాధితో 13న మృతిచెందాడు. బాబూరావు హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు. 1997లో 10వ తరగతి చదువుతున్న సమయంలో బాల్యమిత్రులుగా ఉన్న కొందరు బాబూరావు మృతివార్త తెలుసుకుని తమ కుటుంబానికి ఏదో ఒక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. రూ.19వేలు సేకరించి ఆ మొత్తాన్ని బాల్య మిత్రులు ఈర్ల రామ్మోహనరావు, కీసర రాములు, వెంకటరమణ, కనుకుంట్ల వెంకటరమణ ఆధ్వర్యంలో భార్య లలిత, కుమారుడు సందీప్, కుమార్తె సాధనలకు అందించారు. సహాయం అందించిన వారిలో నరుకుళ్ల రవిబాబు, శెనగపాటి ప్రసాద్, కవిత, ఈర్ల రామ్మోహనరావు, వెంకటరమణ, రాములు, సంధ్య, నాగమణి, చంద్రకళ, వెంకటేశ్వర్లు, దుర్గ, చిన్న బాబూరావు, మజార్‌ఖాన్, అశోక్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యూహంపై ఎంపీ సమీక్ష

*పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*

రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధించే విషయాలపై పాల్వంచ పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకుడు కిలారు నాగేశ్వరరావు నివాసంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమీక్షించారు. ఎన్నికల వ్యూహంపై బుధవారం రాత్రి సమాలోచన చేశారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించేలా అందరూ కృషి చేయాలని, ఈ గెలుపును సీఎంకు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, వనమా రాఘవ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

**- ప్రచారం చేసిన రాష్ట్ర పార్టీ నాయకులు**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గంలోని కొత్తగూడెం మున్సిపాలిటీలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదిలు మున్సిపాలిటీ పరిధిలోని 6,7 వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాల మ్యానిఫెస్టో గురించి వివరించారు. ప్రతీ నెలా రూ.2500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇంటి స్థలంలో తోపాటు ఇల్లు లేని వారికి రూ.5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్, ఖలీల్, సత్యనారాయణరెడ్డి, కనకరాజు, సుందర్‌లాల్ కోరి, వనమా రాము, నాగేశ్వరరావు, వెంకటేష్, రాము, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి ఊరేగింపు

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా పాల్వంచ లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఉన్న అమ్మవారిని నిమజ్జనం కోసం ఊరేగింపు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి అతి వైభవంగా హోమాలు, పూజలు, అర్చనలు జరిపించారు. అనంతరం పవిత్ర గోదావరి జలాల్లో అమ్మవారిని నిమజ్జనం చేయడానికి మేళతాళాలతో తరలించారు. చలువాది ప్రకాష్, దోమల కిరణ్, సంపత్ మంత్రి, ఆడెపు నాగరాజు, రాము, రెడ్డి, శంకరమ్మ, సంధ్య, కొండ్ల శ్రీనివాస్, శివరాంమూర్తి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## తపాలశాఖ అందిస్తున్న పొదుపు పథకాలపై గ్రామాల్లో విస్తతంగా ప్రచారం చేయండి

*చంద్రుగొండ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం తపాలాశాఖ ద్వారా అందిస్తున్న పొదుపు పథకాలపై గ్రామాల్లో విస్తతంగా ప్రచారం చేసి పథకాల్లో ప్రజలను భాగస్వాములుగా చేయాలని కొత్తగూడెం తపాలాశాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి బ్రాంచి పోస్టుమాస్టర్లను ఆదేశించారు. చంద్రుగొండలోని ఉప తపాలా కార్యాలయంలో పోస్టుమాస్టర్ రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన గ్రామీణ తపాలా బీమా, రికరింగ్ డిపాజిట్ ఖాతాలు, సుకన్య సమృద్ధి తదితర ఖాతాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. బ్రాంచి పోస్టుమాస్టర్లకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మెయిల్ ఓవర్సిల్ సత్యనారాయణ, బ్రాంచి పోస్టుమాస్టర్లు రిజ్వానా, రాణి, గణేష్, రవితేజా, మట్టపర్తి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో సహపంక్తి భోజనాలు

*కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు ముఖ్య అతిథిగా హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా ఉత్సవాలు తొమ్మిది రోజులు పురస్కరించుకొని ఈ రోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఏజీఎం దుర్గాప్రసాద్, ఏరియా వర్క్‌షాప్ ఇంచార్జి టి.శ్రీకాంత్, ఇంజనీర్లు అనీల్, శంకర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, యూనియన్ ప్రతినిధులు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మల్లికార్జున్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 30వ తేదీ వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే బుధవారం సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్కు నుంచి ప్రారంభమయ్యాయి. ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద యూ టర్న్ తీసుకొని రైల్వే స్టేషన్, బస్టాండ్ పోస్టాఫీస్ సెంటర్ నుంచి విద్యానగర్ కాలనీ బైపాస్ వద్ద యూ టర్న్ తీసుకొని మరలా పోస్టాఫీస్ సెంటర్ నుంచి సింగరేణి హెడ్డాఫీస్, గోధుమవాగు బ్రిడ్జి మీదుగా రామవరం, 2 టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రుద్రంపూర్ పార్కు వరకు సాగింది. ఈ సైకిల్ ర్యాలీలో సుమారు 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రానయలీ ముగిసిన అనంతరం ర్యాలీలో పాల్గొన్న ప్రతీ



ఒక్కరికీ పోలీస్ అమరవీరుల స్మారక మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ... ఎంతమంది పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చగలుగుతున్నామని అన్నారు. వారందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రతీరోజు ఏదో ఒక వ్యాయామం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఉత్సాహంగా ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, ఏఎస్పీ భద్రాచలం పరితోష్ పంకజ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, సీఆర్‌పీఎఫన అధికారులు రితేష్



ఠాకూర్, సెంటిల్ కుమార్, కమల్ వీర్ యాదవ్, రజిత, సందీప్‌రెడ్డి, 6వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అంజయ్య, డీఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి, మల్లయ్య, స్వామి, సీతారాం, సీఐలు, ఎస్సైనసలు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా పని చేయాలి

**-మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి**

**: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి**

మణుగూరు/కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త, అక్టోబర్ 25 ః



సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేసే పోలీసు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి అన్నారు. ఆయన బుధవారం ఓఎస్డీ టి.సాయిమనోహర్‌తో కలిసి పినపాక నియోజకవర్గంలోని గుండాల, కరకగూడెం, ఏడూళ్లబయ్యారం పోలీస్ స్టేషన్లను అకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజల ప్రస్తుత స్థితిగతులు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఓటు హక్కు నిర్భయంగా వినియోగించుకునేలా వారి ధైర్యం కల్పించాలన్నారు. మావోయిస్టు కదలిక లపై నిఘా ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ఏడూళ్ల బయ్యారంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, ఆయా పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# రంగులతో వస్తారు నిలదీయండి

**- ఆలోచించి ఆదరించండి.. అభివృద్ధికి ఓటెయ్యండి**

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా**

పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

రంగురంగుల వేషాలతో ముఖాలకు రంగేసుకొని మనసులోని ఒకటి పెట్టుకొని ప్రజల్లోకి కొన్ని పార్టీలు రాబోతున్నాయని పార్టీల నాయకఉలు నియోజకవర్గంలోని గ్రామాల్లో అడుగుపెట్టగానే ఏమీ గ్రామాలకు వారు ఏం చేశారో అడుగుతూ నిలదీయాలని కొత్తగూడెం బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వనమా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో భాగంగా బుధవారం కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలంలోని దంతెలబోర, గంగాదేవి గుప్ప, బంద్రుగొండ, సంగం, దంతెలబోర ఎస్సీ కాలనీ, నారాయణరావుపేట, రేపల్లె, భోజ్యతండా, నాగారం తదితర ప్రాంతాల్లో విస్త్ర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో వనమా మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని, ఇదేరా పార్టీల మాయామాటలకు మోసపోవద్దని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృదినద చేశానని, చేస్తున్నానని, తాను జీవించి ఉన్నంతకాలం నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమన్నారు. ఆలోచించి తనను ఆదరించాలని అభివృద్ధికి ఓటేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తిరిగి మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధుల పింఛన్‌ను రూ.2 వేలు నుంచి రూ. 3 వేలకు, వికలాంగుల పెన్షన్ రూ.4 వేలు నుంచి రూ.5 వేలకు పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్‌లో ఈఎంటీ ఉద్యోగ నియామకాలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో నడుస్తున్న 108 వాహనాల్లో ఈఎంటీగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారి కోసం ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థలో ఈఎంటీ ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు రామవరం ఎంసీహెచ్‌లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈటీ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఉద్యోగానికి 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న వారు డిప్లమా ఇన్ ఈఎంటీ చేసి ఉండాలని, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్‌ఎం, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ, ఏఎన్‌ఎంలు చేసిన వారు అర్హులని అన్నారు. మరింత సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# డైరెక్టర్ (పా) బలరాంను పరామర్శించిన రజాక్

కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) బలరాం తండ్రి హన్యానాయక్ ఈ నెల 15వ తేదీన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మహబూబ 'నగర్ జిల్లా బాల్‌నగర్ మండలం తిరుమలగిరి గ్రామంలో డైరెక్టర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. హన్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారులు

**- హడావుడిగా సీసీ రోడ్డు పనులు**

**- పనులను నిలిపివేసిన ఎంపీడీవో**

పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

రాష్ట్రంలో వచ్చేనెల 30వ తేదీన శాసనసభ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది. దీంతో ఎలాంటి అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయకూడదు. కానీ తాజాగా జిల్లాలో ఎన్నికల కోడ్‌ను అధికారులు ఉల్లంఘించారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కానీ అధికారులు మాత్రం హడావుడిగా సీసీ రోడ్డును వేయించే పనుల్లో నిమగ్నమయ్యారు. గుట్టు చప్పుడు కాకుండా గ్రామాలో అంతర్గత రోడ్లు వేస్తున్నట్లు తెలియడంతో అధికారులు అక్కడికి చేరుకొని పనులను నిలిపివేయించారు. జిల్లాలో ఎలాంటి పనులు చేయకూడదనే నిబంధన ఉన్నా కానీ కాంట్రాక్టర్ పనులు ఎలా చేయిస్తాడని, అయినా కాంట్రాక్టర్ పనులు చేయిస్తుంటే పంచాయతీ అధికారులు కూడా ఎందుకు నోరు మెదపలేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మండల అభివృద్ధి అధికారే మాకు చెప్పారని,



అందుకే మేము రోడ్డు వేస్తున్నామని కాంట్రాక్టర్, అధికారులు చెప్పడం గమనార్హం.

**- పనులను నిలిపివేయించాం : ఎంపీడీవో అప్పారావు**

ఎన్నికల కోడ్ అమలులోఉన్నా కానీ జగన్నాథపురం గ్రామంలో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి పనులను నిలిపివేయించాం. అయితే అంతకుముందే ఈ పనులు ప్రారంభించారని, ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయిందని, ముందు చేపట్టిన పనులే కాబట్టి దాన్ని పూర్తి చేయిస్తున్నామని సదరు వ్యక్తులు చెప్పారు. అయినా కానీ ఎలాంటి పనులు చేయకూడదని అక్కడి నుంచి వారిని పంపించివేయించాం.

# నేటి నుంచి 23 పాఠశాలల్లో సీఎం అల్పాహారం పథకం

**- డీఈవో వెంకటేశ్వరచారీ**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

దసరా సెలవుల అనంతరం ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న సందర్భంగా బుధవారం మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో జరిగిన జూమ్ సమావేశంలో డీఈవో సమీక్షించారు. డైరెక్టర్ ఆఫ్



స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు విడతల వారీగా జిల్లాలో సీఎం అల్పాహార పథకం కార్యక్రమం అమలు కానుందని అన్నారు. మొదటి విడతగా జిల్లాలోని 23 మండలాల్లో మండలానికి ఒక పాఠశాల చొప్పున మొత్తం 23 పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని చెప్పారు. తొమ్మిది విడతల్లో మొత్తం 1334 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేయనున్నామని, దానికి అనుగుణంగా సంబంధిత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా యూడైస్ ప్లస్ అప్‌డేషన్‌కు సంబంధించి రేపు కాంప్లెక్స్ స్థాయిలో వర్క్‌షాపులను నిర్వహించి కాంప్లెక్స్ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల రిజిస్టర్లను తెప్పించుకొని వాటిని పరిశీలించి యూడైస్ ప్లస్ నమోదుని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్లు సైదులు, సతీష్‌కుమార్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభకు తరలి రండి

**- ఎస్సీ వర్గీకరణకు పార్టీలన్నీ మద్దతు ఇవ్వాలి**
**- వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలకు గుణపాఠం తప్పదు**
**- వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ఆమోదించాలి**
**- ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో సానుకూలంగా తీర్పు రాబోతుంది**
**- రాష్ట్రంలో 14 అసెంబ్లీ సీట్లు మాదిగలకు కేటాయించాలి**
**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్**



**ఖమ్మం,అక్టోబర్ 25, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా జనవరిలో తీర్పు రాబోతుందని, అందుకు ఏడుగురు జడ్జిలతో బెంచ్ ఏర్పాటు చేసి విచారణ కొనసాగుతుందని, వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం హైదరాబాదులో వచ్చే నెలలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలంతా తరలి రావాలని, గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరగకుండా పోరాడుతున్నామన్నారు. అయితే ప్రధాన రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతిస్తున్నామంటూనే వర్గీకరణ సాధనకు సహకరించడం లేదని విమర్శించారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో దశాబ్దాల కాలంగా వర్గీకరణ పట్ల ఆసక్తి చూపకుండా మాదిగలను వంచిస్తున్నారని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభకు 3 రాజకీయా పార్టీల మధ్య ప్రధాన పోటి జరుగుతుందని తెలిపారు. ఎస్ సి వర్గీకరణ కు సానుకూలం అనీ చెపుతున్న పార్టీలు బాధ్యత ను సంక్రమంగా నెరవేర్చడం లేదని, అలా చేసి ఉంటే ఇన్నాళ్ళు వర్గీకరణ కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదున్నారు. బి ఆర్ ఎస్, బిజెపి, కాంగ్రెస్, అధికారం కోసం తహ తహ లాడుతున్నాయని తెలిపారు. జూలై 8న ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్‌లో మీటింగ్‌లో, అక్టోబర్ 2న అమిత్ షా వర్గీకరణకు హామీ ఇచ్చారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు సానుకూలం అని బహిరంగంగా ప్రకటించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎస్సీ వర్ధీకరణపై బీజేపీ మరోకసారి పూర్తిగా ప్రజలకు తెలియపర్చాలన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉష మెహ్రా కమిషన్ వేశారని, మ్యానిఫెస్టో, తీర్మానం చేసిన కాంగ్రెస్ 10ఏళుప్ప అధికారంలో ఉన్న వర్గీకరణ సాదనకు డిమాండ్ చేయలేదన్నారు. ఆయా జాతీయ పార్టీలు, నేతలు దీనిపై ప్రస్తావన తెచ్చి వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి అందరు మద్దతు పలకాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గే కూడా అనుకూలం అయితే పెపర్ పై మాత్రమే ఉంచారని, అధికారంలెఓ ఉన్నప్పుడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గే వర్ధీకరణకు మద్దతు ఎందుకూ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్టానం, వర్ధీకరణపై ప్రస్తావన జరిగి బిల్లు విజయం సాధించేలా రాజకీయ పార్టీలన్ని అండగా నిలవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ వర్ధీకరణ అనుకూలమే అని చెప్పి మ్యానిపెస్టోలో పెట్టి తీర్మానం చేసి కేంద్రానికి పంపి వదిలేశారన్నారు. వర్ధీకరణ విషయంలో కేసీఆర్ బాధ్యత మరచి పొయ్యారని, వర్ధీకఱణ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, ప్రధాని నరేంద్రమోడీ వద్దకు అఖిల పక్షాన్ని తీసుకెళ్ళామని చెప్పి విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మాటలు చెప్పి ఆచరణలో విస్మరిస్తున్నారన్నారు. అధికారంలో ఉండి బీజేపీ తీర్మానం చేయలేదని తెలిపారు. లిక్కర్ కేసులో కవిత కోసం ఢిల్లీ వెళ్ళి ముఖ్యమంత్రి కేసీఆర్ 10రోజులు ఉన్నారని, ఎస్సీ జాతీ కోసం 1గంట కూడా కేటాయించలేని బీజి పని కూతురు జైల్‌కి వెళ్ళకుండా ఏమి మతలబు చేశారో...? ఏమోనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉన్న 19ఎస్సీ రిజర్వేడు సీట్లలో 14అసెంబ్లీ సీట్లు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమకు గాడ్ ఫాదర్ లేకపోయినా ప్రజలే తమ బలగమని మాదిగ జనాభా అత్యధికంగా ఉన్న ఎస్సీ నియోజకవర్గాల్లో సీట్లను మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలోన ఎంఎస్సీ నాయకులు గుండోపాక నర్సయ్య, క్రాంతి, రాజయ్య, తురుగంటి రాము, మాదిగ ఉద్యోగుల సంఘం నేత దేవిప్రసాద్, కూరపాటి సునాల్, ఎంఎస్‌పి నేతలు తదితరులు పాల్గొన్నారు.






# బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలను ఓడించండి

**-మార్క్సిస్ట్ విశ్లేషకులు జీ.భార్గవ్, పీ.రంగారావు**

**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :** మనువాద బిజెపీ, సంఘ్ పరివార్ శక్తుల మతోన్మాద ఫాసిస్ట్ ప్రమాదం దేశంలో తీవ్రంగా ముంచుకొస్తున్న తరుణంలో లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష, విప్లవ కమ్యూనిస్టు శక్తులు ఐక్యంగా ఎన్నికలలో కలిసి పనిచేయాలని ప్రముఖ మార్స్కస్ట్ విశ్లేషకులు భార్గవ్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞన కేంద్రంలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపందా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల జనరల్ బాడీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.రమ అధ్యక్షతన జరిగింది. ముఖ్యవక్తగా హాజరైన జీ.భార్గవ్ ప్రసంగిస్తూ బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఆఫ్ పార్టీలు బీటీంగా మారాయని, బీఆర్ఎస్ 8 ఏళ్ళలో బిజెపీ తెచ్చిన ప్రతి ప్రజావ్యతిరేకమైన బిల్లుకు మద్దతు పోయిందని ఆయన గుర్తుచేశారు. కేసిఆర్‌కు ఒక రాజకీయ లక్ష్యం నిలకడగలిగిన సిద్ధంతమేమీ లేదని కేవలం అవకాశవాదమే తన సిద్దాంతంగా ఉండిందని, కనీస ప్రజాస్వామ్యం కూడా లేకుండా పరిపాలిస్తున్నారని ఆయన విమర్శించారు. బూర్జువా ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజలందరికి ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందని, కానీ నేడున్నఫాసిస్ట్ మనువాద మతోన్మాద, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు తమకు అనుకూలమైన శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని అన్నారు. ఎన్ఆర్‌సీ,సీఏఏ, ఎన్‌పీఆర్ బిల్లులు తెచ్చి మైనార్టీ వర్గాలకు పౌరసత్వం ఓటు హక్కు లేకుండా చేయాలని చూసి మోడీ ప్రభుత్వం కొంత అబాసు పాలైందని ఆయన అన్నారు. బిజేపీ ప్రభుత్వం ప్రస్తుత భారత రాజ్యాంగాన్ని పౌరులకున్నా ప్రాథమిక హక్కులను రద్దు చేయుటకు కుట్ర చేస్తుందన్నారు. ప్రజల హక్కులను ఎన్నికైన ప్రభుత్వాలు హరించుటకు పూనుకుంటే ఆ ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను రద్దు చేసే హక్కు సుప్రీం కోర్టుకు ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి ఉండాలన్నారు. నేడు మతతత్వమే ప్రచండంగా కుల తత్వాలను రెచ్చగొడుతుందన్నారు. నేడు దేశం ఆర్ఎస్ఎస్ భావజాలం పెత్తనం కింద బతుకుతుందన్నారు. సమాజంలో నియంతృత్వ శక్తులకు మద్దతు ఉందని, అలాంటి శక్తులను ఓడించాలని ఆయన అన్నారు. బూర్జువా ప్రజాస్వామ్యంలో సంక్షేమ రాజ్యం ఇస్తున్న పథకాలకై, సమస్యల సాధనకై ప్రజలను సిద్ధం చేయాలన్నారు. 1990 తరువాత ప్రగతిశీల శక్తులు కమ్యూనిస్టులు, లౌకిక శక్తులు ఆత్మరక్షణలో పట్టాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు అతిమంగా పెట్టుబడీదారి వ్యవస్థను కోలదోసి సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పటం లక్ష్యంగా పనిచేస్తారని, అయితే ప్రస్తుత సమాజంలో బూర్జువా ప్రజాస్వామ్యంలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకుని ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు దేశంలో జరుగుతున్న ఎన్నికలలో కమ్యూనిస్టులు మతోన్మాద శక్తులకు, పెట్టుబడిదారీ కార్పొరేట్ వర్గాలకు వ్యతిరేకంగా ఐక్యంగా కలిసి పనిచేయాలని, అంతిమ లక్ష్యంకై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కార్యదర్శి వర్గ సభ్యుడు కే.జీ.రామచందర్, కెచ్చల రంగయ్య, రాయల చంద్రశేఖర్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, పాయం చిన్నచంద్రన్న, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, వి.ప్రభాకర్, కే.సూర్యం, ఎస్.ఎల్.పద్మ, ఎం.హన్మేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో సీఎం సభను విజయవంతం చేద్దాం

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**కొత్తగూడెం, అక్టోబర్ 25 – ప్రభాతవార్త:** వచ్చేనెల 5వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం కేసీఆర్ రానున్న సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని కొత్తగూడెం ఎన్నికల ఇంచార్జి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన సమీక్షించారు. సీఎం కేసీఆర్ సభకు భారీగా జన సమీకరణ చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వ రరావును మరోసారి గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్టీని గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, జేవీఎస్ చౌదరి పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు

**-పీడబ్ల్యూడీ, వయస్సు80పైబడిన ఓటర్లు 5760**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25** పినపాక నియోజకవర్గంలో దివ్యాంగులు (పీడబ్ల్యూడీ), 80 సంవత్సరాలు నిండిన వృద్దులు పోస్టల్ బ్యాలెట్ కొరకు బీఎల్‌వోల ద్వారా ధరఖాస్తులు ఇవ్వడం జరుగుతుందని పినపాక ఏఆర్వో, మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి బుధవారం తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దివ్యాంగులకు, 80 సంవత్సరాలు నిండి పోలింగ్ కేంద్రాలకు రాలేని వారి కోసం ఫారం 12 డీ ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు ధరఖాస్తులు బీఎల్‌వో ద్వారా అందజేయడం జరుగుతుందని ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

**-పీడబ్ల్యూడీ, వయస్సు 80పైబడిన ఓటర్లు 5760**

పినపాక నియోజకవర్గంలో పీడబ్ల్యూడీ(దివ్యాంగులు), 80 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు మొత్తం 5,760 మంది ఓటర్లు ఉన్నట్లు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి బుధవారం తెలిపారు. ఇందులో పీడబ్ల్యూడీ(దివ్యాంగులు) 3,422, 80 సంవత్సరాల వయస్సు పైబడిన వారు 2,338 మంది ఉన్నారు. ప్రత్యేకంగా ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు



రాలేని వీరికి బ్యాలెట్ ద్వారా ఓటు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 80 సంవత్సరాల వయస్సు పైడిన ఓటర్లు ఆళ్లపల్లి మండలంలో 66, అశ్వాపురం మండలంలో 419, బూర్గపాడు మండలంలో 447, గుండాల మండలంలో 177, కరకగూడెం మండలంలో 214, మణుగూరు మండలంలో 583, పినపాక మండలంలో 432 మొత్తం 2338 మంది ఓటర్లు ఉన్నారు. అదే విధంగా పీడబ్ల్యూడీ ఓటర్లు ఆళ్లపల్లి మండలంలో 160, అశ్వాపురం మండలంలో 751, బూర్గం పాడు మండలంలో 681, గుండాల మండ లంలో 403, కరకగూడెం మండలంలో 410, మణుగూరు మండలంలో 600, పినపాక మండలంలో 417 మంది మొత్తం 3422 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.




# బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు మేలు

**-గులాబి జెండా ఎగురవేద్దాం**

**-ప్రభుత్వ విప్, పినపాక**

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ గడ్డపై గులాబి జెండా ఎగురవేద్దామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు. అన్ని రంగాల్లో పినపాక అభివృద్ధి అగ్రభాగాన నిలిచిందని, మునుపెన్నడూ లేని విధంగా అన్ని రకాల అభివృద్ధి జరిగిందన్నారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యూత్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాలొన్నారు.

## రామాలయ నిర్మాణానికి జాలె సోదరులు భారీవిరాళం

*అశ్వాపురం,అక్టోబర్25,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి మొండికుంట వాస్తవ్యులు కీర్తిశేషులు జాలె నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు ప్రవాస భారతీయులు జాలె సుధాకర్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి 5లక్షల రూపాయల చెక్కును మంగళవారం వారి మాతృమూర్తి నర్సమ్మ చేతులమీదుగా ఆలయ నిర్మాణకమిటి అధ్యక్షులు,మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డికి అందజేశారు.వీటితో దేవాలయంలో ధ్వజస్తంభం,నవగ్రహాలు మరియు ఆలయంలో ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ నిర్మాణకమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు జాలె దయాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,జాలె రామకృష్ణారెడ్డి,రేసు భిక్షంరెడ్డి,ఎడ్ల ప్రతాపరెడ్డి,పాటి మన్మధరెడ్డి,పాటి వెంకటరెడ్డి,సంగు ఈశ్వర్‌రావు,కళ్ళెం సత్తిరెడ్డి,కళ్ళెం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాములపల్లి వద్ద గోదావరిలో మృతదేహం లభ్యం

*అశ్వాపురం,అక్టోబర్25,ప్రభాతవార్త.*



మండల పరిధిలోని పాములపల్లి వద్ద గోదావరిలో నీటిపై తేలియాడుతున్న మృతదేహాన్ని బుధవారం జాలర్లు పడవలో ఒడ్డుకు చేర్చారు.ఈ నెల 23న గోదావరిలో గల్లంతైన ఏడూళ్ళబయ్యారం పంచాయతీ రావిగూడెం ఎస్సీ కాలనీకి చెందిన చిట్టిమల్ల సురేష్‌గా గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు పరిశీలన

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*

మణుగూరు మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగ ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ర్యాంపులను పినపాక ఏఆర్వో, తహసీల్దార్ వి.రాఘవరెడ్డి బుధవారం పరిశీలించారు. మణుగూరులో పోలింగ్ కేంద్రాల వద్ద నిర్మిస్తున్న ర్యాంపులతోపాటు మౌళిక సౌకర్యాలు సైతం పరిశీలించినట్లు ఆయన తెలిపారు.



## మండలంలో ఐసీఎమ్మార్ బృందం పర్యటన

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో గత రెండునెలలుగా విషజ్వరాలు విజృంభిస్తున్న సంగతి తెలిసిందే ఈ క్రమంలో బుధవారం (ఐసీఎమ్మార్) ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ పూనే) కేంద్ర బృందం ఆద్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో బుధవారం పర్యటించింది. జ్వరాలకు గల కారణాలను పరిశీలించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ గ్రామం అంగోరుగూడెంలో 65 మందికి రక్తనమూనాలు సేకరించి వైద్యపరీక్షలు నిర్వహించారు.ఇందులో 11 మందికి ప్లాస్మోడియం ఫాల్సీ ఫారం,ఒకరికి ప్లాస్మోడియం వైవాక్స్ జ్వరపీడితులుగా గుర్తించి,12 మందికి అసిమ్టోమేటిక్ జ్వరపీడితులు నిర్ధారించారు.వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ అరుణ్‌బాబు,స్థానిక సిబ్బంది నర్సింహారావు,జ్యోతి,కృష్ణ,తధితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం.పినపాక ఉమ్మడి మండలాల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ బుధవారం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఎన్నుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు కీసర సుదాకర్‌రెడ్డి ఆద్యక్షన జరిగిన ఎన్నికల్లో నూతన మండల అద్యక్షులుగా కరకగూడెం మండలానికి చెందిన సిరిషెట్టి కమలాకర్,కార్యదర్శి వాగబోయిన సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముక్య అతిధిగా రాష్ట ఉపాద్యక్షులు వేముల నర్సింహారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ఫోటోగ్రాఫర్స్‌ను ఆదుకోవాలని కోరారు.ఫోటోగ్రాఫర్స్ అందరు రాష్ట అసోసియేషన్ ఏర్పాటు చేసిన కుటుంబ భరోసా పథకంలో చేరి ఫోటోగ్రాపర్స్ కుటుంబాలకు అండగానిలవాలని కోరారు.నూతన అద్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అద్యక్ష పదివి ఇచ్చినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు,కమిటీ అభివృద్ధికి తన కృషిచేస్తానని అన్నారు.



## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**-మణుగూరు ఏరియా రిటైర్డ్ కార్మికుల డిమాండ్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం రిటైర్డ్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలని ఏరియర్స్, లాభాల వాటా తక్షణమే చెల్లించాలని మణుగూరు ఏరియా రిటైర్డ్ కార్మికులు సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, బైరి శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ పదవీ విరమణ పొందిన తర్వాత కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాల వాటా, ఏరియర్స్, దీపావళి బోనస్ డిక్లరేషన్‌లో జాప్యం చేస్తుందన్నారు. ఇప్పటి వరకు పదవ వేజ్ బోర్డ్ ఏరియర్స్ పదవీ విరమణ పొందిన కార్మికులకు ఇవ్వలేదన్నారు. అన్ని రకాల బకాయిలు రిటైర్డ్ కార్మికులకు తక్షణమే చెల్లించాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ కార్మికులు శివరావు, ఇమాముద్దీన్, తిరుపతిరెడ్డి, శేఖర్, రామయ్య, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ తిరిగి సొంత గూటికి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 25 :*



ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తిర్లాపురం ఉప సర్పంచ్ కంటెం సురేష్ మళ్లీ తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. బుధవారం మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో ఉప సర్పంచ్ కంటెం సురేష్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, ముద్దంగుల కృష్ణ, సృజన్, హర్షవర్ధన్, వెంకట్, సాగర్‌యాదవ్, బాబ్‌జానీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్‌బంక్ ప్రారంభం

### -ప్రారంభించిన జిల్లా ఎస్పీ వినిత్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలో పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్‌బంక్‌ను జిల్లా ఎస్పీ వినిత్ ప్రారంభించారు. బుధవారం పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌తో పాటు పోలీస్ అతిథి గృహాన్ని సైతం జిల్లా పోలీస్ అధికారులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ పోలీస్ శాఖ పర్యవేక్షణలో జరుగుతుందని తక్కువలాభంతో ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించడమే లక్ష్యమన్నారు. ఈ పెట్రోల్ బంక్‌లో మరణించిన పోలీసు కుటంబ సభ్యుల అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ అతిథి గృహాన్ని సైతం ప్రారంభించి మాట్లాడుతూ ఇల్లెందులో పోలీస్ అతిథి గృహం ఏర్పాటుతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పోలీసులకు, బందో బస్తు నిమిత్తం వచ్చే వారికి ఈ అతిథి గృమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగంచుకోవాలని తెలిపారు. గత ఎన్నికల్లో జిల్లాలో 75శాతం వరకు పోలింగ్ నమోదైందని ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 90కి పైగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దమొత్తంలో నగదును తీసుకెళ్లే క్రమంలో సరైన పత్రాలు ఉండాలని లేని పక్షంలో సీజ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా సరిహద్దులతో పాటు అన్ని చోట్ల తనిఖీ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన సొమ్ము, వస్తువులకు సంబందించి సరైన పత్రాలను చూపిస్తే వెంటనే విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు కాంట్రవర్సీకి దారితీసే విధంగా ఫోటోలు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా అలాంటి వాటికి పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్‌అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, సిఐలు కరుణాకర్, రవిందర్, ఇంద్రసేనారెడ్డి, ఆర్‌ఐలు కామరాజు, కృష్ణారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.





# డిల్లీకి చేరిన కాంగ్రెస్ టికెట్ లొల్లి

### కోరానికి టికెట్ ఇవ్వద్దట్టూ ప్లకార్డులతో నిరసన

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
కాంగ్రెస్ టికెట్ కోరం కనకయ్యకు ఇవ్వద్దంటూ కోరం వ్యతిరేక వర్గ నాయకులు ఏకంగా డిల్లీకి వెళ్లి నిరసన గళాన్ని గట్టిగానే వినిపిస్తున్నారు. బుధవారం డిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఎదుట పారాశూట్ కోరం కనకయ్యకు టికెట్ కేటాయించవద్దని కేటాయిస్తే ఓటమి తప్పదని ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. కోరం కనకయ్యలాంటి వెన్నుపోటు దారుడికి టికెట్ కేటాయిస్తూ గెలిచే ఇల్లెందు సీటు తప్పకుండా ఓడిపోతుందని అన్నారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపించిన కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను తన స్వార్ధంతో బీఆర్‌లో చేరారాని అదే కనకయ్య 2018లో బీఆర్‌ఎస్ నుంచి పటీ చేసే కాంగ్రెస్ పార్టీ గట్టిగా బెద్దిచెప్పి ఓడించిందన్నారు. నేడు బీఆర్‌ఎస్‌లో చోటు దొరకకపోవడంతో పొంగులేటి అనుచరిడిగా మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ తనకే అంటూ ప్రచారం సైతం నిర్వహిస్తున్నారని అన్నారు. ఇల్లెందు నుంచి మొత్తం 32 మంది ఆశావాహులం ఉన్నామని కోరం కనకయ్యకు తప్ప 32 మందిలో ఎవ్వరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం అర్థం చేసుకుని నమ్మక ద్రోహం చేసే కోరం కనకయ్యకు టికెట్ ఇవ్వద్దంటూ డిమాండ్ చేశారు. ఒక వేళ కాదని టికెట్ కేటాయిస్తే ఆశావాహులందరం కలసికట్టుగా పనిచేసి కోరం ఓటమికి కృషిచేస్తామన్నారు. డిల్లీలో నిరసన వ్యక్తం చేసిన వారిలో ప్రవీణ్‌నాయక్, చీమల వెంకటేశ్వర్లు, ధళ్‌సింగ్ తదితర నాయకులు ఉన్నారు.



# కేసిఆర్‌తోనే సుస్థిర పాలన: ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబర్25, ప్రభాతవార్త
రాష్ట్రంలో సిఎం కేసిఆర్‌తోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అతిథిగృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 400మంది టిఆర్‌ఎస్‌లో చేరడం సంతోషకరం అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే అభ్యర్థులు దొరుకక ఇతర జిల్లాల నుండి వలసలు వస్తున్నారన్నారు. 14సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకులుగా ఉన్న చంద్రబాబునాయుడిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జైల్లో పెట్టించడం సరికాదన్నారు. ఈ సంఘటనతో వైఎస్సార్‌సిపి పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష, వెంకన్న, సుదర్శన్‌రెడ్డి, బాలాజీ, వెంకన్న, లతీఫ్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రమాదకరంగా మారిన రోడ్డు-పట్టించుకోని అధికారులు

కురవి, అక్టోబర్25, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కురవి-ఖమ్మం ప్రధాన రోడ్డు ప్రమాధకరంగా మారి వాహనాలకు యాక్సిడెంట్‌లు అవుతున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు కిషన్‌నాయక్ ఆరోపించారు.




## మైసు కాల్వకు మరమ్మతులు చేపట్టాలి



గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:
మైసు కాల్వకు మరమ్మతులు చేపట్టి వరిపంటలపై ఆధారపడి ఉన్న రైతుల పంట పొలాలు ఎండిపోకుండా కాపాడాలని పరివాహక ప్రాంత రైతులు కోరుతున్నారు. కాల్వకు మరమ్మతులు చేపట్టాలని సమీప రైతులు బుధవారం ఇరిగేషన్ ఏఈకి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతు గార్లచెరువు సంగల్ల పారకం కింద దాదాపు 1500 ఎకరాలు ఉన్నాయని, వర్షాలు కురవకపోవడం నీరందక సుమారు 700ఎకరాలు ఎండిపోయే పరిస్థితులు దాపురించాయన్నారు. వరిపంట పొలాలు ఎండిపోక మందే మైసుకాల్వకు మరమ్మతులు చేపట్టి కాల్వద్వారా నీరందేటట్లు తగు చర్యలు చేపట్టాలని రైతులు కొరారు. ఈకార్యక్రమంలో రైతు జిల్లా నాయకులు తోడేటి శ్రీనివాస్, రైతులు సుధాకర్, వెంకన్న, శ్రీను, మురళి, సుందర్, చంద్రయ్య, ఉప్పలయ్య, రమణ, వెంకన్న, యాదగిరి, యాకూబ్‌పాష, రాకేష్, తదితరులున్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన దుర్గాదేవి



కురవి, అక్టోబర్25, ప్రభాతవార్త
గత తొమ్మిదిరోజులుగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న దుర్గామాత బుధవారం గంగమ్మ ఒడికి చేరింది. మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి గ్రామ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి విజయదశమి రోజున చండిహోమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మేళతాళాల మద్య అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి కురవి పెద్దచెరువులో నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుల శివుడు, అభిలాష్, సిబ్బంది రవి, నవీన్, తిలక్, మహేష్, వీరన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మహబూబాబాద్, అక్టోబర్25, ప్రభాతవార్త
మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని నిజాం చెరువులో బుధవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు టౌన్ సిఐ సతీష్ తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి మార్చురిలో శవాన్ని భద్రపరుచడం జరిగిందని తెలిపారు. మరణించిన వ్యక్తి వయసు సుమారు 40-45 ఉంటుందని, మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు:8712656930, 8712656934 లేదా డయల్ 100కి సమాచారం తెలుపాలన్నారు.



# అవినీతి ప్రభుత్వాన్ని ఓడించాలి

- కాంగ్రెస్ జోరుకు బ జారవుతున్న కారు కాంగ్రెస్‌లో చేరిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు

- టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు



**ఎలిగేడు,ప్రభాతవార్త :** 9 ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలతో పాలన సాగిస్తుందని ప్రలు విసుగు చెంది బిఆర్ఎస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు,ధూళికట్ట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచులు సింధుజ,గొల్లే కావేరి భూమేష్‌లు పార్టీకి రాజీనామా చేసి విజయరమణారావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయన్న మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ కుటుంబం కొల్లగొట్టిందని విమర్శించారు. కమిషన్లకు కక్కుర్తి పడి ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు ఇస్తే నాణ్యత ప్రమాణాలు పాటించక మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇసుక దందాలో కోట్ల రూపాయల అవినీతి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయనకి సీటు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటలో కూడా రైస్ మిల్లర్లతో కుమ్మకై కటింగ్‌ల పేరుతో రైతులు నష్టపోతున్న స్థానిక ఎమ్మెల్యే ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేసి పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ధూళికట్ట,నారాయణపూర్,నీరుకుల్లా గ్రామాలకు చెందిన 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు, సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు వెంకటేశ్వరరావు,సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్‌రెడ్డి, దుగ్యాల శ్వేత సంతోషరావు, బాలసాని పరశురామలగౌడ్, కొండ తిరుపతిగౌడ్,మాజీ జిల్లా జెడ్పిటిసి పడాల తార పరుశరాములుగౌడ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, నాయకులు వద్దినేని రామారావు, అమ్ముల రమేష్, అమ్ముల శ్రీనివాస్, పుల్లారావు, రామచంద్రరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## నామినేట్ పదవీ ఇవ్వాలని కోరిన మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొంకటి లింగమూర్తి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బుధవారం మలి దశ ఉద్యమం నుంచి బిఆర్ఎస్ పార్టీలో కష్టపడుతున్నానని, తనకు ఎమ్మెల్సీ గానీ, ఏదైనా రాష్ట్ర నామినేటెడ్ పదవీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌కు మాజీ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొంకటి లింగమూర్తి వినతి పత్రం అందించి కోరారు. దానికి మంత్రి కెటిఆర్ సానుకూలంగా స్పందించారని, రాబోయే రోజుల్లో మంచి పొజిషన్‌లో ఉంటావని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిని అవినీతిపై విచారణ జరిపించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. పట్టణంలోని జువ్వాడి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కోరుట్ల శాసన సభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మేడిగడ్డ బా ్యరేజ్‌లో సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేసి నాసిరకం నిర్మాణాలు చేశాడని, ఇందులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని జువ్వాడి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిగా అవినీతితో కూడి లోపాలతో నిర్మాణం చేశారని, ఇది ప్రభుత్వ కనుసన్నల్లోనే జరిగిందన్నారు. మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ నిర్మించడానికి అనువైన స్థలమే లేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి కానీ ఇతర మంత్రులు ఏ విధమైన ప్రకటన చేయకపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణికి నిదర్శమన్నారు.

## జారె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



*దమ్మపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జారె ఆదినారాయణ సమక్షంలో 10 కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రం దమ్మపేటలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో అర్జన్ కాలనీకి చెందిన పండూరి ప్రసాద్, శ్రీకాకుళం సత్యవతి, శ్రీను, కొయ్యల ప్రసాద్, శ్రీనివాస్, సతీష్ తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జారె ఆదినారాయణ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకా సమయం 24 రోజులు మాత్రమే ఉన్నందున ప్రతీ కార్యకర్త సైనికుడిలా పార్టీ కోసం పనిచేయాలన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ప్రతీ ఒక్కరికి భరోసా ఉంటుందని అన్నారు. కలిసి కట్టుగా కష్టపడి పని చేస్తే విజయం సాధించడం సులభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నశెట్టి యుగంధర్, యర్రగొర్ల రాధా కృష్ణ, పసుమర్తి బాబు, రొయ్యల కుమార్, సాయిల నర్సిబాబు, భూషణం, మల్లేశ్వరరావు, రావు పండుబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి విస్తృతప్రచారం

*మోటకొండూర్, ప్రభాతవార్త :*

గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మళ్ళీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి, గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ కొనతం కొంతం చంద్రశేఖర్, వెంకటేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుగ్గ శ్రీనివాస్, రేగు రమేష్, భూమండ్ల శ్రీనివాస్, బాల్ద వెంకటేష్, బాల్ద సిద్దులు, భూమండలన బంగారి, కొరటికంటి భాస్కర్, బాల్ద రాజు, బుగ్గ సిద్దులు, బుగ్గ శ్రీకాంత్, వంగ శివకుమార్, దయ్యాల పాండు, జీవలికపల్లి రాములు, వస్పరి శ్రీకాంత్, బోట్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

ఎస్‌కేపీ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ పాలెం శివకృష్ణగౌడ్ సౌజన్యంతో ఇంద్రియాలలో దుర్గామాత శోభాయాత్ర సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేసన్ సభ్యుడు చింతల రామకృష్ణ, జగదీశ్వర్, తంతరపల్లి మహేందర్, సైదుగాని స్వామి, బుర్రి రమేష్‌రెడ్డి, చింతల ఉపేందర్, బద్దం రాజేశ్వర్‌పట్నం, రాజశేఖర్, జింక శివ, చింతల తిరుమలేశ శెట్టి, చిన్న మల్లేష్, మొగిలిపాక మహేష్, కరెవాల సందీప్‌కుమార్, ఇంజపురం భరత్, నక్క ఇరవింద్, పెద్దిరాజు, పరమేష్, పెద్దిరెడ్డి శివశంకర్, గరిశే మురళి రేవెల్లి శివ, మొగిలిపాక భరత్, గరిషే మనీ కుందారపు హేమంత్, నితిన్ మొగిలిపాక మధు, పెద్దిరెడ్డి అభి, చరణ్, అల్లు, తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో బుధవారం సర్పంచ్ తిరుమల రమేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి, కేఆసిఆర్ ప్రకటించిన మేనిఫేస్టో కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట ఎన్నికల ఇంచార్జి సీసా నర్సింహులు, గ్రామశాఖ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మొగిలిరేపాక రామచందర్, బూత్ ఇంచార్జీ ఆరె స్వామి గౌడ్, కల్లూరి రఘుపతి రెడ్డి, గడ్డం దేవేందర్, కొండపురం ఆంజనేయులు, జాగిళ్లపురం ఆంజననేయులు, ముక్క ఆనందం, బండారి పరుషురాములు, మొగిలిపాక భాస్కర్, బొట్టు కిరణ్, మొగిలిపాక మహేందర్, యాట పరుషురాములు, ఐలయ్య, నమిలే రమేష్, దేవనూరి రమేష్, ప్రకాష్, మహేష్, అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జన సభను విజయవంతం చేయండి

*మోత్కూర్, ప్రభాతవార్త:*

బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 27శుక్రవారం సూర్యాపేటలో జరుగు భారీ జన గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మోత్కూర్ మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. బ .బిజెపి తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం రామచంద్రయ్యను జిల్లాలోని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యేలను గెలిపించాలని కోరారు.




## అయ్యప్ప మాలధారులకు భోజనాలు



*దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు బుధవారం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్ప దేవాలయ కమిటి ఛైర్మన్ పసుమర్తి రామభద్రం ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా ఆలయంలో ప్రతీ శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాగా బుధవారం అయ్యప్ప మాలధారులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప నామ స్మరణ చేశారు. మద్యాహ్నం స్వాములకు భిక్ష ఏర్పాటు చేయగా పలువురు అయ్యప్ప మాలధారులు పాల్గొని భిక్షను స్వీకరించడం జరిగింది.

## రొయ్యల కుమార్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరిక



*దమ్మపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

మండలంలోని పలు పార్టీలకు చెందిన వారు బుధవారం నాయకులు రొయ్యల కుమార్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పండూరి ప్రసాద్, అనంత రాంబాబు, బెల్లంకొండ సాయి, శ్రీకాకుళం సత్యవతి, కురసా నాగేంద్ర, కోసూరు సురేష్, గుడ్ల అప్పారావు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అమ్మవార్ల శోభాయాత్ర



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో దుర్గా భవాని అమ్మవార్ల శోభాయాత్ర బుధవారం వైభవోపేతంగా సాగింది. గత 11 రోజులుగా మండపాల్లో ప్రత్యేక పూజలందుకున్న అమ్మవార్లను ప్రత్యేక వాహనాల్లో ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని రామాలయం వద్ద, నందమూరి నగర్, మద్దిరావమ్మ గుడి సెంటర్, అటెండర్ కాలనీ, ఫైర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పూజలందుకున్న అమ్మవార్లను పట్టణ పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో, తీన్మార్ నృత్యాలతో, కోలాట ఆటపాటలతో, బాణసంచా కాల్చుతూ ఊరేగింపు జరిపారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దాదాపు 11 చోట్ల ఏర్పాటు చేసిన అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం ఆయా కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జనం నిర్వహించారు.




# గడపగడపకు విస్తృత ప్రచారం

### -తెలంగాణ అభివృద్ధి బి ఆర్ఎస్ తోనే సాధ్యం-అర్హులందరికీ సంక్షేమ పథకాలు -బిఆర్ఎస్ ప్రచార హోరు

**కారేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బి ఆర్ఎస్ తోనే సాధ్యపడుతుందని 9 వార్డులు సంవత్సరాల పాలనలోనే అమలవుతున్న సంక్షేమ పథకాలే నిదర్శనమని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్ ఎంపీపీ మాలోత్ శకుంతల మాజీ మండల రైతుబంధు హనుమకొండ రమేష్ జడ్పిటిసి వాంకుడోత్ జగన్ మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్లు అన్నారు సింగరేణి వాంకుడోత్ జగన్ మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్లు అన్నారు సింగరేణి మండల పరిధిలో జైత్రామ్ తండా, రెలాకాయల పల్లి, పంచాయితీలలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో



మరియు ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు గత ప్రభుత్వాలు ఆసరా పింఛన్లు 200 ఇస్తే నేడు 2000, 4000 అందజేస్తుందన్నారు రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తూ రైతన్నలకు భరోసా కల్పించిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు ఎన్నికల ప్రణాళికలో టిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన పథకాలు పూర్తాస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు



ప్రజల మదిలో టిఆర్ఎస్ పార్టీపై తిరుగులేని అభిమానం ఉందని రాబోయే ఎన్నికల్లో మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ బాధ్యతలు చేపడతారన్నారు ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు, జేతరం తండా సర్పంచ్ రమణ. రేలకాయలపల్లి సర్పంచ్ లకావత్ లక్ష్మణ్. భీమలపాడు సర్పంచ్. మలోత్ కిషోర్ పాటిమీద గుంపు సర్పంచ్ బానోత్ శంకర్ మాజీ ఎంపిటిసి భనోతు మటుకు కిరణ్ నాయక్ బూత్ కమిటీ సభ్యులు చందు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో బీఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దేవి నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని బిఆర్ఎస్ మండల నాయకులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ దుర్గామాత దయ అందరిపై ఉండాలని అమ్మను ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తోటకూరి పిచ్చయ్య, శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వాంకుడోత్ కరణ్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ మధు, సొసైటీ డైరక్టర్ బాణోత్ హిరాలల్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు సంబరాలు



**కొణిజర్ల,అక్టోబర్25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దేవి నవరాత్రుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహాలను బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాటాలు, మేళతాళాలతో, ఊరేగింపు నిర్వహించి అనంతరం దేవి అమ్మవారిని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నవరాత్రులను ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జరుపుకోవడం సంతోషంగా ఉందని భక్తులు తెలిపి దేవి అమ్మవారిని ఆశీస్సులతో వచ్చే దసరా మహోత్స వాల వరకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరామని తెలిపారు.

# జనసంద్రగా మారిన కోట మైసమ్మ జాతర

### -పోటెత్తిన భక్తజనం నాలుగు కిలో మీటర్ల ట్రాఫిక్ జామ్ -ఇరుకు రహదారి ప్రధాన సమస్య

**కారేపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం జాతరకు లక్షలాదిమంది హాజరవుతున్న ఏర్పాట్ల విషయంలో దేవాదాయ శాఖ ఇతర శాఖల సమన్వయ లోపం నేడు జరుగుతున్న కోట మైసమ్మ జాతరలో స్పష్టమవుతుంది మంగళవారం రాత్రి సమయంలో ఒకేసారి వాహనాలు ప్రజలు రహదారి మార్గంపై జాతర తొలగించేందుకు వచ్చిన క్రమంలో నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతోపాటు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు ఈ సమస్య శాశ్వత



పరిష్కారం కావాలంటే జాతర మార్గంలో ఇన్కమింగ్ అవుట్ గోయింగ్ రహదారుల ఏర్పాటుతో శాశ్వత పరిష్కారం ఏర్పడుతుంది జాతరకు భారీ సంఖ్యలో ప్రజలు పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో నెలకొనియున్న శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరలో భక్తజనం కిక్కిరిసిపోయింది. వివిధ జిల్లాల



నుండి కోట మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో మంగళ, బుధ వారాల్లో ట్రాఫిక్కు అందరాయం ఏర్పడింది. సుమారు ఏంటి నాలుగు దర్శనం కోసం కోట మైసమ్మ జాతరకి



వచ్చిన వాహనదారులకు భారీ ట్రాఫిక్ జామ్తో అంతరాయం ఏర్పడడంతో చేసేది ఏమీ లేక గంటలకొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల. రామారావుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో దగ్గరుండి వాహనాలను పార్కింగ్ ప్లేస్ లోకి పంపించివేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా గస్తీ చేపట్టారు. కాగా సోమవారం నుండి మొదలైన ఈ జాతర జరగనుండగా భక్తులు మంగళవారం రోజు నుండి భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకొని, జాతరలోని వివిధ సర్కస్ పాయింట్లలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా



అందరూ సంతోషంగా గడిపారు. ఈ విజయదశమినీ పురస్కరించుకొని నూతన వాహన పూజలు సైతం పెద్ద ఎత్తున జరగటం ఈ కోట మైసమ్మ జాతర ప్రత్యేకత. ఈ జాతర ఏర్పాట్లను ముందుగానే సిఐ ఎస్ఐ ల ఆధ్వర్యంలో సీసీ కెమెరాల నిఘాలో ఉంచడం జరిగిందని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ వేణుగోపాలాచార్యులు, ట్రస్టు చైర్మన్ పర్సా పట్టా బి. రామారావు ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.

# మిర్చి రైతులను వదలని తెగుళ్ళ బెడద-గుబ్బ ముడతతో వణుకుతున్న రైతులు

**కొణిజర్ల,అక్టోబర్25,ప్రభాతవార్త:** ఒక పక్క అనావృష్టి పరిస్థితుల్లో పైరు తడుపుకునేందుకు నీళ్ళు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతుండగా మరో పక్క మిరప తోటలను తెగుళ్ళు పట్టి పీడిస్తున్నాయి. లక్షల రూపాయలు అప్పులు చేసి పంటలు పండిస్తున్న రైతులకు రకరకాల తెగుళ్ళు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మిర్చికి విపణిలో ఆశించిన ధర ఉండడంతో రైతులు ఈ సారైనా మిర్చి పంట వేసి మంచి దిగుబడి సాధించి అప్పుల నుండి విముక్తి పొందాలని ఆశపడ్డారు. కాని ఈ సంవత్సరం కూడా వారి ఆశలు నెరవేరే అవకాశాలు కనిపించడం లేదు. కొణిజర్ల మండల పరిధిలో గతంలో కన్నా ఈ సంవత్సరం రైతులు అధికంగా మిర్చి సాగు చేయడం జరిగింది. ఇదిలా ఉండగా మిరప నారు నాటిన నాటి నుండి నేటి వరకు రైతులు మొక్కలను కంటికిరెప్పలా కాపాడుతున్నారు. మిర్చి తోటలు ఏపుగా పెరిగాయి. కాగా కాపుకు వచ్చిన తరుణంలో వివిధ రకాల తెగుళ్ళు, గుబ్బ ముడతలు వ్యాపించడంతో ఒక్కసారిగా రైతుల గుండెల్లో ఆందోళన మొదలైంది. అసలే మిర్చి సాగు అంటేనే లక్షల్లో ఖర్చు అనే సంగతి అందరికి తెలిసిన విషయమే. ఈ తరుణంలో మిర్చి తోటలకు సోకిన తెగుళ్ళు అయిన ఏరుకుళ్ళు పండాకు, బూజు తెగుళ్ళతో పాటు ఎన్ని మందులకు కూడా లొంగని గుబ్బ ముడత పంటల పాటిల శాపంగా మారింది. ఆయా రోగాలకు ఎటువంటి మందులు పిచికారి చేసుకోవాలో కూడా అవగాహన లేక రైతులు పురుగు మందుల వ్యాపారులను ఆశ్రయించడం, వారు కడూఆ తెలిసి తెలియని మందులు ఇవ్వడం, నాసరికం మందులు అంటగట్టడంతో చేసేది లేక రైతులు మితిమీరి మందులు వాడకంతో అధిక పెట్టుబడై అప్పుల్లో కూరుకు పోతున్నామని కొందరు రైతులు ప్రభాతవార్తకు తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా సంబంధిత వ్యవసాయ







అధికారులు రైతులకు మిర్చి, ఇతరత్ర పంటలకు సాగు మెళకువలు, సూచనలు సకాలంలో ఇవ్వడంలో చొరవ చూపడం లేదని విమర్శలు కూడదా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆయా పంటలకు ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయాలనే విషయాలను రైతులకు వ్యవసాయశాఖ అధికారులు దగ్గరుండి సూచనలు చేయాలని కొందరు రైతులు కోరుతున్నారు.

## మున్సిపల్ వార్డులలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర

### సండ్రకు స్వాగతం పలికిన వార్డు ప్రజలు



సత్తుపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ఎంపిక చేసిన తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మున్సిపాలిటీలోని

బుధవారం తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో గతంలో ఏలిన ప్రభుత్వాలు చేయలేనటువంటి ప్రజా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రవేశ పెట్టి ప్రజల మెప్పు పొందారని, ఈ సారి మూడవ సారి కూడా రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా కేసీఆని గెలిపించుకోవాలని , అదే విధంగా తాను మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మీ వెంటే సామాన్యుడిగా ఉంటూ మీ కోసం పని చేశానని, తనను నాల్గవ సారి ఎమ్మెల్యేగా ఎన్నుకొని ఆశీర్వదించాలని సండ్ర కోరారు. పట్టణంలోని 6,7,8,9, 18, 19, 20, 21, 22,23 వార్డులలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఆయా వార్డులలో ప్రజలు ఎమ్మెల్యే సండ్రకు మహిళలు మేళ తాళాలలతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అద్భుతమైనటువంటి పథకాలు మ్యానిఫెస్టోలో పొందు పరిచారని, కరపత్రాల రూపేనా ప్రజలకు ఆయన అందజేశారు ఆయా వార్డులతో పాటు సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న పలు రకాల వ్యాపారస్థులను వారి వారి దుకాణాల వద్దకు వెళ్లి మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ తన ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. పట్టణంలో రాజ బాపయ్య వీధి ( 6 వార్డు ) నుండి ప్రారంభించిన ఎన్నికల ప్రచారించిన పైన ఉదహరించిన వార్డులలో ముమ్మరంగా పర్యటించి ఎమ్మెల్యే సండ్ర తనను నాల్గవ సారి గెలిపించి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటును ఇవ్వాలని ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ మండపార్టీ అద్యక్షులు యాగంటి శ్రీను, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, ఆయా వార్డుల కౌన్సిలర్లు అనీల్ , రఘు,షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి, మల్లూరు పద్మావతి, అద్దంకి అనీల్ మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పె ద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా కోట మైసమ్మ జాతర



తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో బుధవారం కోట మైసమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. కోట మైసమ్మ దేవాలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు బోనాలు సమర్పించడం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా, రహదారులు కిటకిటలాడాయి. ఆలయ కమిటి నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవి, ఆలయ పూజారితో పాటు పలువురు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

## వైభవంగా దసరా ఉత్సవాల ముగింపు



బోనకల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మండలంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమవంతు సహకారమందించారు. 9 రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గామాత ప్రజలు ఆశీస్సులు అందించడానికి ఊరేగింపుగా గ్రామ వీధుల్లో బయలుదేరింది. రావణాసుర దహనం అనంతరం శమీ పూజలు నిర్వహించి ఊరేగింపుగా బయలు దేరారు. గోవిందాపురం, రాయన్నపేట గ్రామాల్లో గణేస్, దుర్గామాత మండపాల విద్యుద్దీకరణ, అన్నదానం తదితర కార్యక్రమాలకు సుమారు 50వేల ఆర్థిక సాయం అందించారు. పలు చోట్ల ఊరేగింపులో మహిళలు కోలాటం, డప్పుల మోత, బానా సంచా కాలుసూనత ఆనోందత్సవాల మధ్య ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వహకులు, భక్తులు, యవకులు, మహిళలు పాల్గొన్నారు.




## వైభవంగా అమ్మవారి విగ్రహాల నిమజ్జనం



కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

కల్లూరు పట్టణంలో పలు చోట్ల శ్రీదేవీ నవరాత్రుల సందర్భంగా అత్యంత వైభవంగా పూజలు నిర్వహించి, మహా అన్న ప్రసాదంతో పాటు దేవీ నవరాత్రులను పూర్తి స్థాయిలో నిర్వహించారు. బుధవారం భక్తులు అమ్మవారిని అత్యంత వైభవంగా కోలాటాలతో, భజనలతో నిమజ్జనం



కొరకు ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా పుల్లయ్య బంజర్ రోడ్డులోని అమ్మవారి విగ్రహాన్ని మహిళలు కోలాటాల నడుమ ఊరేగించారు.

## వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తలు తీసుకోవాలి

కల్లూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మీ యొక్క వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌గా ఉన్నచో మీరు అట్టి గ్రూప్‌లో ఎలాంటి చట్ట వ్యతిరేక మెస్సేజ్‌లు గాని, ఒకరిపై ఒకరు వ్యతిరేక మెస్సేజ్ గ్రూపులలో వచ్చినచో అందుకు గ్రూప్ బాధ్యులు వారిపైన ఎన్నికల కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని కల్లూరు ఎస్సై రఘు తెలిపారు. కావున వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు.

## తుమ్మలకు సంఘీభావం తెలిపిన తల్లాడ మండల నాయకులు



తల్లాడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఖమ్మం అసెంబ్లి అభ్యర్థిగా బరిలో నిలవబోతున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతుగా తల్లాడ మండలం నుంచి నాయకులు సంఘీభావంగా తుమ్మలను ఖమ్మంలో కలిశారు. బుధవారం తుమ్మల ముఖ్య అనుచరుడు జక్కంపూడి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోని సీనియర్ నాయకులతో పాటు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డాక్టర్ మట్టా దయానంద్ అనుచరులు కూడా తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మద్దతుగా ప్రచారం చేస్తామని నాయకులు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ లక్ష్మణరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, అయిలూరి వెంకట కోటారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దీవెల కృష్ణయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, అనుమోలు బుజ్జిసాగర్, గోవిందు శ్రీనివాసరావు, పగడాల లచ్చిరెడ్డి, షేక్ యాకుబ్ పాషా, మాజీ జట్పిటిసి మూకర ప్రసాద్, మారెళ్ళ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరను అభివృద్ధి చేసిన ఘనత విక్రమార్కదే

### కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో భట్టి సతీమణి నందిని

బోనకల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క గెలుపు కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. బుధవారం కాంగెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బోనకల్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి నందిని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆమె పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడి పాలన సాగుతోందన్నారు. నేటికి రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. తెలంగాణ వచ్చిదంటే విద్యార్థుల ఆత్మ బలిదానాల ద్వారానే వచ్చిందన్నారు. కాని నేటి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని మోసంచేశారని, నిరుద్యోగ యువత పిజిలు చేసి కూలి పనులకు



వెళ్లే దౌర్భాగ్య స్థితిలో ఉన్నారంటే కారణం ప్రభుత్వం కాదా అన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, మహిళలకు అన్ని వర్గాల ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను రూపొందించడం జరిగిందన్నారు. కొంతమంది భట్టి విక్రమార్కఅందుబాటులో ఉండరని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో ప్రాణాలు లెక్కచేయకుండా ఆస్పత్రి సందర్శిం చారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మరియమ్మను లాకప్ డెత్ చేస్తే వారి కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి భట్టి విక్రమార్క అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఉమ్మినేని రమేష్, ప్రధాన కార్యదర్శి యామల రవికుమార్, షేక్ జమాలుద్దిన్, ల పిల్లల మర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, సర్పంచ్ వై. సుబ్బారావు, బాగం శ్రీనివాసరావు, చిలక వెంకటేశ్వర్లు, నన్నక లక్ష్మి, ఎంపిటిసిలు పారా శ్రీదేవి, చంద్ర శ్రీలక్ష్మి, చంద్ర వెంకటరావు, పాల్గొన్నారు.

# 27న పాలేరులో సిఎం కేసిఆర్ సభ

## జీళ్లచెరువులో సభకు ఏర్పాట్లు పూర్తి



*ఖమ్మం రూరల్, అక్టోబర్ 25, ప్రభాత వార్త*

ఈనెల 27న ముఖ్యమంత్రి కెసిఆర్ పాలేరులో జరుగుతుందని, సభను జయప్రదం చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కోరారు. బుధవారం జీళ్లచెరువులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం కేసిఆర్ మొదటగా పాలేరులోనే సభలో పాల్గొంటున్నారని, సభకు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మని నియోజకవర్గం అభివృద్ధి చెందాలనేదే తన కోరిక అని అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పాలేరు నియోజకవర్గం మొత్తం దళిత బంధు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామని అన్నారు. నియోజకవర్గంలో మట్టి రోడ్డు అన్నదే లేకుండా చేస్తామన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తామన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారులు పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల అనంతరం వెంకటాయపాలెం మండలం చేస్తామన్నారు. ప్రజలకు ఎవరి మీదైతే నమ్మకం ఉందో వారికి ఓటేసి గెలిపించాలన్నారు.



ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 27న పాలేరులో జరిగే సిఎం సభను జయప్రదం చేయాలన్నారు. పదేండ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లనున్నామన్నారు. తాగేందుకు, వ్యవసాయానికి నీరు లేక నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడేవారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. భక్తరామదాసుతో సాగునీరు, మిషన్ భగీరథతో తాగునీరు సమస్య తీర్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పాలేరులో జరిగే సిఎం సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిపి శ్రీను, ఖమ్మం రూరల్ మండలం బిఆర్ఎస్ మండలాధ్యక్షులు బెల్లం వేణు, ఇంటూరి శేఖర్, ఖమ్మం రూరల్ జడ్పిసిటి వరప్రసాద్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ మండల కార్యదర్శి నల్లపునేని భాస్కర్‌రావు, పాలేరు బిఆర్ఎన్ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి శోభయాత్ర నిమజ్జనం

*వైరా రూరల్,అక్టోబర్25,ప్రభాతవార్త:*



వైరా శ్రీకోదండ రామాలయం, షిరిడి సాయిబాబా మందిర కమి టీ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి 9 రోజు లు 9 అలంకారాలు 9 నైవే ద్యాలతో నవరాత్రులు ఉత్స వాల్లో భాగంగా ప్రతిరోజు దుర్గామాతకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుద్ధ ఏకాదశి బుధవారం 10 గంటలకు పూర్ణాహుతి అనంతరం రామాలయం కనకదుర్గమ్మ తల్లి శోభయాత్రను ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా మందిరంలో దేవి శరన్నవరాత్రులు ముగింపును పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం పురస్కరించుకొని శోభయాత్ర నిర్వహించారు. భక్తులు యువతి యువకులు ఆడుతూ విచిత్ర వేషధారణలతో పండుగ వాతావరణంలో నిర్వహించిన శోభయాత్ర కోలాటం నృత్యాలతో డప్పు వాయిద్యాలు మేళతాళాలతో గాంధిచౌక్ పెట్రోల్ బంకు మధిర రోడ్డు కమ్మవారి కళ్యాణ మండపం మీదుగా ఊరేగింపుగా వెళ్లి సోమవారం నల్ల చెరువులో ప్రత్యేక వాహనంలో తరలించి నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటరమణ, మాదినేని కిషోర్, లగడపాటి కృష్ణమోహన్, మిట్టపల్లి కిరణ్, మందిర కమిటీ సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణరెడ్డి, లగడపాటి బోస్, మాదినేని దుర్గాప్రసాద్, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, భక్త బృందం, కౌన్సిలర్ మాదినేని సునీత, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి వారి దోపు సేవ



*నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

దసరా పండుగ సందర్భంగా బుధవారం నేలకొండపల్లి గ్రామం నందు శ్రీవేంకటేశ్వరస్వామి వారి దోపు సేవ ఊరేగింపు కార్యక్రమంను ఆదేవాలయం అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారిని గ్రామ వీధులలో ఊరేగింపు జరిపారు. శ్రీస్వామి వారికి ప్రజలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పాలే కుటుంబాన్ని పరామర్శించిన మల్లి బాబు యాదవ్



*కామేపల్లి,అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామానికి చెందిన పాలే నాగేశ్వరరావు కుటుంబాన్ని పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ బుధవారం పరామర్శించారు. ఇటీవల నాగేశ్వరావు తల్లి మరియమ్మ మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మల్లి బాబు యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మరియమ్మ మృతి పట్ల సంతాపమును, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.కె ఫత్తే అహ్మద్, కామేపల్లి మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, అజ్మీర పాపియ నాయక్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాండవుల ఊరేగింపు



*కామేపల్లి,అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పెంజర మడగు గ్రామంలో కొలువుతీరిన పంచపాండవుల విగ్రహాలను గ్రామస్తులు బుధవారం ఘనంగా ఊరేగించారు. విజయదశమి పురస్కరించుకొని మంగళవారం రాత్రి పంచపాండవుల విగ్రహాలను గ్రామ మొత్తం ఊరేగించి, అనంతరం బుధవారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టత్మకంగా జరిగే పంచ పాండవుల ఊరేగింపు కార్యక్రమం ఇక్కడ జరుగుతుంది.




## 70 కుటుంబాలు కాంగ్రేస్‌లో చేరిక



*నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

సిఎం కుర్చీని కాంగ్రెస్ పార్టీకి అప్పగించేందుకు తెలంగాణ ప్రజలు సిద్దమయ్యారని, బిఆర్ఎస్ పార్టీకి మిగిలింది ఇంకా 35 రోజులు మాత్ర మేనని జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి వెల్లడించారు. బైరవునిపల్లి, చెరువుమాధారం, రాజారామ్‌పేట గ్రామాలలో గడప గడపకు కాంగ్రేస్ పారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బైరవునిపల్లి ఎంపిటిసి మెంబర్ మరికంటి ఉమ దంపతులు, మాజీ ఎంపిటిసి మెంబర్ నూక నాగయ్యతో పాటు 50 కుటుంబాలు, రాజారామ్‌పేట గ్రామంకు చెం దిన 20 కుటుంబాలు జిల్లా కాంగ్రేస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. కాంగ్రేస్‌లో చేరిన వారందరికి పార్టీ కండువాలను కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమాల సమావేశాలలో పొంగులేటి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. కేసిఆర్ పాలనకు విసుగు చెందిన ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోసం ఎదురు చూస్తున్నారని ఆరోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్ర య్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిం ద రావు, మామిడి వెంకన్న, గోళ్ళశ్రీనివాసరావు, ఈవూరిశ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## కందాళను గెలిపించడం ద్వారానే అభివృద్ధి సాధ్యం



*నేలకొండపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త:*

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ది కందాళ ఉపేందరరెడ్డిని గెలిపించడం ద్వారానే అభివృద్ది సాధ్యమౌతుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బుధవారం చెరువుమాధారంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ అభ్యర్ది కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి కుమార్తె కందాళ దీప్తి, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, చెరువుమాధారం ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కనమర్లపూడి రాము, నందిగామ కవితారాణి, ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గాదేవి ఊరేగింపు

*ముదిగొండ,అక్టోబర్ 25, ప్రభాతవార్త :*

మండలంలోని బాణాపురం గ్రామం బీసీ కాలనీలో శ్రీరామ యూత్ తరఫున ఏర్పాటు చేసినటువంటి దేవీ నవరాత్రి ఉత్స వాలు ముగియడంతో బుధవారం రోజున అమ్మవారిని పురవీధుల్లో డప్పు సన్నాయి మేళాలతో భక్తులు ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.

# ఇక్కడ ఒక పెద్ద మనిషి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

-పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అని తిరిగి ఇప్పుడు కొత్తగా ఖమ్మం ప్రజల కాళ్ళు కడుగుతా అంటున్నాడు

-నా దగ్గర ఉన్నోళ్లు రౌడీలైతే .. మీ దగ్గర ఉన్నది పత్తిత్తులా ..?

-మీరు పదువులు ఇచ్చినోళ్ళు సమర్థులు .. మేము పదువులు ఇస్తే అసమర్థులా

-మీ ఆధ్వర్యంలో పేదల గుడిసెలు నిర్ధక్ష్యంగా పీకేశారని, కానీ నేను ఎవ్వరి గుడిసెలు పీకలేదు

-ఇంకా ఇంటి పట్టాలు ఇచ్చా

-ఢిల్లీ నుండి గల్లీ దాకా ఏ సర్వే తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని రిపోర్ట్ ఉంది

-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్




ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఖానాపురం హవేలీ పరిధిలోని డివిజన్ల బూత్ లెవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ .. ఇక్కడ ఒక పెద్ద మనిషి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, పాలేరు ప్రజల కాళ్ళు కడుగుతా అని తిరిగి ఇప్పుడు కొత్తగా ఖమ్మం ప్రజల కాళ్ళు కడుగుతా అని కొత్త రాగం ఎత్తుకోవడం విచిత్రంగా ఉందని అన్నారు. నా దగ్గర ఉన్నోళ్ళు అంతా రౌడీలు, దొంగలు అంటూ విచక్షణ రహితంగా మాట్లాడుతున్నారని, మా దగ్గర ఉన్న వాళ్ళు కేవలం ప్రగతిని కాంక్షించే వాళ్ళు అని, ముమ్మాటికి వాళ్ళు అద్భుతంగా పేద ప్రజల అభ్యున్నతి కోసమే పని చేస్తున్నారని అన్నారు. మీ దగ్గర ఉన్నోళ్ళు పత్తిత్తులా ... కేంద్ర సెంట్రల్ బ్యాంక్‌ను నట్టేట ముంచి నిట్ట నిలువునా దోచుకున్న వాళ్ళు .. రౌడీషీటర్లు, ప్రజల ఆస్తులను దోచుకున్న వారే ఉన్నారన్నారు. మీరు పదువులు ఇచ్చినోళ్ళు సమర్థులు .. మేము పదువులు ఇస్తే అసమర్థులా అని ప్రశ్నించారు. మా దగ్గర ప్రజల కోసం పనిచేసే వాళ్ళు .. బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో పోలీసులను జీప్‌ల ముందు ఉరికిస్తా అని అంటున్నాడని, పోలీసు వ్యవస్థ వాళ్ల పనివాళ్ళు చేస్తారని, వారి విధులను కూడా నువ్వే నిర్ణయిస్తావా నేను ఏది చెయ్యమంటే అది చేస్తారా .. కొంచెం అయిన బుద్ధి ఉండాలని కదా అని మండిపడ్డారు. వాళ్ళ ఆధ్వర్యంలో పేదల గుడిసెలు నిర్ధక్ష్యంగా పీకేశారని, కానీ నేను ఎవ్వరి గుడిసెలు పీకలేదని, వాళ్ళకు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుండి డబ్బులు కూడా ఇప్పించానని అన్నారు. మనం ఎవ్వరికి భయపడాల్సిన పనిలేదని, మనం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించే పనిలో ప్రతిఒక్కరూ నిమగ్నం కావాలని కోరారు. రాజకీయాల్లోకి వచ్చింది కేవలం అభివృద్ధి చేయడానికి తప్ప ఎవరి మీద ప్రతీకారం తీర్చుకోవడం మా అభిమతం కాదని, అభివృద్ధి మాత్రమే మా ఎజెండా అని అన్నారు. ఢిల్లీ నుండి గల్లీ దాకా ఏ సర్వే తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని రిపోర్ట్ ఉందని, అందులో మనం ఉండాలి అంటే ప్రతి నాయకుడు, కార్యకర్తలు మీమీ డివిజన్‌లో కథన రంగంలోకి దిగాలన్నారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ చైర్మన్ కూరాల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, దండా జ్యోతిరెడ్డి, నాగండ్ల కోటి, కూరాకుల వలరాజ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, వల్లభనేని రామారావు, మేకల సుగుణరావు, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, సరిపుడి సతీష్, నాగూల్‌మీరా తొట్టి కొమురయ్య, తదితరులు ఉన్నారు.




## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

### ఓటరు చైతన్య రథాలు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 25, ప్రభాతవార్త ః ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, అర్హత గడల ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకొనేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. జిల్లాలోఓటర్లను చైతన్యపరచడానికి ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య రథాలను బుధవారం నూతన కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాకు చెందిన సాంస్కృతిక సారథి కళాకారులను 2బృందాలుగా విభజించి, జిల్లా వ్యాప్తంగా ఓటరు అవగాహన, సి విజిల్ యాప్, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికలపై ప్రజల్లో తమ ఆటపాట ద్వారా చైతన్యం కల్పించేలా ప్రణాళిక చేపట్టి కార్యచరణ చేపినట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఓటు విలువ, ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని చైతన్యం తేవాలన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో సీ విజిల్ యాప్ వినియోగంపై అవగాహన చేపట్టాలని, పెద్దసంఖ్యలో యువత డౌన్‌లోడ్ చేసుకునేలా తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించే నాటికను సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించంగా, కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ శ్రీనివాస్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎంఏ గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి వి శ్రీనివాసరావు, సాంస్కృతిక సారథి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్‌లో 150 మంది యువత చేరికలు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం నగరం 38వ డివిజన్ నుండి పెద్ద ఎత్తున యువత మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం చేరారు. 38వ డివిజన్ నుండి బీఆర్ఎస్ పార్టీ టౌన్ జనరల్ సెక్రటరి ఇస్సాక్ ఆధ్వర్యంలో ఓసామామోయిజ్‌తో పాటు 150 మంది యూత్ విక్కార్, మోయిజ్, మోయిన్, అఫ్సాన్, అభుబాకర్ ఆశ్వాక్, జీషాన్ ఇమ్రాన్, జాయిన్, అషాద్‌అలీ, హంజా, ఫైజాన్, షేక్, మల్లిక్, అసద్, అమాన్, రాంగోపాల్, అర్మాన్, సోహెల్, సల్మాన్, ముభిన్, సాబేర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కాటా సత్యనారాయణ, బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌లో చేరిన మదూరి గోపాల కిషన్‌రావు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మంలోని 39వ డివిజన్ కార్పొరేటర్ మదూరి ప్రసాద్ ఆధ్వర్యంలో మదూరి గోపాల కిషన్‌రావును బీఆర్ఎస్ పార్టీలోకి



ఆహ్వానించి కండువా కప్పారు. ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరి గద్దం త్రిలోక్ సాయికిరన్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, అబ్బాస్ అలీ, నర్సింగరాం, పండిట్, సయ్యద్‌సాజిద్, మహిళా నాయకులు గౌరి లక్ష్మీ, సరిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష - జరిమానా

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త: ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... 2021 నవంబర్ 20న గుమ్ముగూడెంకు చెందినావుల వెంకటరెడ్డిపై స్కూల్‌లో చదువుతున్న మైనర్ బాలికలను లైంగికంగా వేధిస్తున్నాడని, అసభ్యంగా ప్రవర్తించాడని చర్ల మండలం తేగడ హెచ్‌ఎం చర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి అప్పటి ఎస్సై వెంకటప్పయ్య కోర్టులో ఆవుల వెంకటరెడ్డిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 12 మంది సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కాగా సెక్షన్ 8 ఆఫ్ పోక్సో యాక్ట్ ప్రకారం మూడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, పీఎస్ చర్ల కోర్టు డ్యూటీ ఆఫీసర్ సైదులు సహకరించారు.

# నగర పురప్రముఖులను కలిసిన మంత్రి పువ్వాడ



### -రానున్న ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండి గెలిపించాలని అభ్యర్థన



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం నగర పురప్రముఖులను మంత్రి, ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రముఖ వ్యాపారవేత్త పారుపల్లి వీరభద్రం, వాసిరెడ్డి సాయిసాగర్ సీఏ, సిరిపురపు సంత్, నన్నక భద్రం, చిగురు ప్రభాకర్, నిర్మల్ హృదయ స్కూల్ అధినేత వంగ సాంబశివరెడ్డి, పెట్రోల్ బంక్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోత్కూరు గోపాల్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కెక్కెర రాంమోహన్‌రావులను, ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు అందించి బీఆర్ఎస్ పార్టీని తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కాటా సత్యనారాయణ బాబ్జీ, బత్తుల మురళీ, వెంకటేశ్వర్లు, పొట్ల శ్రీకాంత్, పాకాలపాటి నరేంద్ర, కీలారు బీబ్జి తదితరులు పాల్గొన్నారు.